వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 27, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## 28 న మంత్రి హరీష్ రావు ములుగు రాక



16లో.. ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

## సింగరేణిలో ఎన్నికలు

# నిర్వహించాల్సిందే



- హైకోర్టు ఆదేశాలు
- ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వహించలేమంటున్న యాజమాన్యం

2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించి తీరాల్సిందేనని హైకోర్టు తీర్పు నిచ్చింది. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించలేమని సింగరేణి యాజమాన్యం డివిజన్ బెంచ్‌ను కోరనుంది. ప్రస్తుతం రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపించిన దరిమిలా అక్టోబర్ మొదటి వారంలోనే ఈసి పర్యటించే తేదీలు ఖరారు అయినందు వల్ల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందన్న ఆత్రుతతో యాజమాన్యం ఈ మాట చెబుతుంది. సింగరేణి ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల నిర్వహణ కోసం ఉపాధ్యాయులు, బొగ్గు గనుల ప్రాంతంలో శాంతి భద్రతల కోసం పోలీసులు అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సిబ్బందిని పోలీసు సిబ్బందిని కేటాయించలేమని, జిల్లాల నుంచి తమకు సంకేతాలు వస్తున్నాయని యాజమాన్యం ప్రకటిస్తుంది.

## సమస్యల్లో సర్కారు

# దవాఖానాలు!



2 లో..

- త్రాగునీరు లేక పేషెంట్‌లు తండ్లాట
- కరెంట సరఫరా రాక ప్రజలు, వైద్యులు, సిబ్బంది ఇబ్బంది
- నెలలు తరబడి ఎదురుచూపులతోనే కాలం వెళ్లదీత
- పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పై ఉన్నతాధికారులు
- విషజ్వరాలు, డెంగ్యూతో ప్రజలు విలవిల
- లక్షలు వెచ్చించి నిర్మించినా నెరవేరని లక్ష్యం

**మేడారం, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రజలు రోగాల భారిన పడకుండా వైద్యం చేసి కాపాడేందుకు ప్రభుత్వం సర్కారు దవాఖానాలను గ్రామాల్లో నిర్మించింది. లక్షలు వెచ్చించి నిర్మించినప్పటికి లక్ష్యం నెరవేరడం లేదు. కరెంటు సరఫరా రాక చీకట్లోనే మగ్గుతున్నారు. పగలు ఉక్కపోత వలన ఇక్కట్లు పడుతున్నారు. బోరు వేశారు కానీ . నీళ్ళు రావడం లేదు. వైద్యం కోసం వచ్చినా వివిధ గ్రామాల ప్రజలు పేషెంట్‌లు దాహంతో అలమటిస్తున్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా

# రూపొందించుకోవాలి..



- రోల్ అబ్జర్వర్ ఈ.శ్రీధర్
- అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటుహక్కు కల్పించాలి
- ఓటరు జాబితా రూపకల్పనపై అధికారులతో సమీక్ష

16లో..

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడం చాలా కీలకమని, నకిలీ ఓట్లు లేని ఓటరు జాబితా రూపలకల్పనకు అధికారులు కృషి చేయాలని రోల్ అబ్జర్వర్ ఈ.శ్రీధర్ అన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం

జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్,ప్రభాతవార్త** గణేష్ నిమజ్జనాన్ని సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.



16లో..

## ఇన్ ఫెర్టిలిటి క్లినిక్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ములుగు, ప్రభాతవార్త :** జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇన్ ఫెర్టిలిటీ క్లినిక్‌ను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్‌ను నిర్వహిస్తున్న



16లో..

# సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం ఇబ్బందని కార్మిక సంఘాలు సైతం భావిస్తున్నారు. ఎన్నికలు నిర్వహించే వరకు రిజిస్టర్ కార్మిక సంఘాలను సమాన స్థాయిలో చూస్తున్నామని యాజమాన్యం ప్రకటిస్తుంది.

### ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించాల్సిందే...హైకోర్టు ఆదేశాలు

గత నాలుగున్న సంవత్సరాలుగా గుర్తింపు సంఘం ఎన్నికలు లేకపోవడంతో కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని బొగ్గు గని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రకియను వెంటనే ప్రారంభించాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తూ గతంలో ఇచ్చిన ఆదేశాలను వారు గుర్తు చేస్తున్నారు. కార్మిక యూనియన్ తరుపున న్యాయవాదులు వాధిస్తున్నారు. వరుస పండగుల, అసెంబ్లీ ఎన్నికల మీటింగ్స్ తదితర పనుల వల్ల ఎన్నికలను నిర్వహించలేకపోతున్నామని, అక్టోబర్ లోగా ఎన్నికలు నిర్వహించాలన్న గత ఉత్తర్వులను వాయిదా వేయాలన్న సింగరేణి యాజమాన్య అఫిడవిట్‌ను హైకోర్టు కొట్టేసినట్లుగా కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎన్నికలను తప్పించుకోవడానికి యాజమాన్యం వివిధ సాకులు చూపడాన్ని ధర్మాసనం తప్పుబట్టినట్లుగా నాయకులు తెలటిపారు. మరో వైపు నేడు డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ సమక్షంలో సింగరేణి కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం మధ్య చర్చలు జరుగనున్నాయి. ఇందులో ఎన్నికల నిర్వహణపై ఓ క్లారిటీ రానుంది. రాష్ట్ర ప్రభుత్వం సహకరించి, ఎన్నికల నిర్వహణకు రెవెన్యూ ఉద్యోగులు, భద్రతా సిబ్బందిని నియమిస్తూ ముందు ప్రకటించిన విధంగా అక్టోబర్ 28న ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో అక్టోబర్ నెలలోపు సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఐదు జాతీయ సంఘాలు ఎఐటియుసి, బిఎంఎస్, హెచ్‌ఎంఎస్, ఐఎన్‌టియుసి, సిఐటియు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడైనా సిద్ధమేనంటున్న టిబిజికెఎస్ దాట వేసే ధోరణితో అవలంబిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరు జిల్లాలో 12 ప్రత్యేక్షంగా, పురోక్షంగా మరో 12 మొత్తం 25 అసెంబ్లీ స్థానాలకు సింగరేణి కార్మిక కుటుంబీకుల ప్రభావం ఎన్నికలపై ఉంటుందని అధికార పక్షం అంఛనా వేస్తోంది. గతంలో ఇక్కడ జరిగిన 11, 12 స్థానాల్లో కాంగ్రెస్సే అధికంగా అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోగా, బిఆర్‌ఎస్ పార్టీ కేవలం మూడు స్థానాలను గెలుచుకుంది. తెలుగుదేశం, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ సైతం ఒక్కొక్క స్థానాన్ని గెలుచుకుంది. కాంగ్రెస్, టిడిపి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో గెలిచిన వారందరినీ కారు ఎక్కించుకున్నప్పటికీ సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికలకు రావడానికి అధికార పార్టీ వెనుకా ముందు చూస్తుంది. సింగరేణి ఎన్నికల్లో టిబిజికెఎస్ గెలవకపోతే ఆ ప్రభావం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందని అధికార పార్టీ నాయకులు అంఛనా వేస్తున్నారు. అందుకోసమే ఎన్నికలు సాగనివ్వకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారని ప్రతిపక్ష కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా యాజమాన్యం డివిజన్ బెంచ్‌కు మరోసారి అప్పీలు చేసుకుంటే మరికొంత సమయం కాలయాపన జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు ముందు సింగరేణి ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాహసించడం లేదని బహిరంగంగానే కార్మికులు, జాతీయ కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు.

## సమస్యల్లో సర్కారు దవాఖానాలు..





(మొదటి పేజీ తరువాయి..)

కరెంటు లేక ఫ్యాన్‌లు తిరగడం లేదని ఉక్కపోత వలన ఉబ్బరించి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు పదుల సంఖ్యలో వైద్యం కోసం రోగులు దవాఖానాలకు సందర్శించడం జ్వరాలు తగ్గేదాక ఆసుపత్రిలోనే ఉంటున్నారు. ఆసుపత్రి పరిధిలోని చాలా గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రి వైద్యం మీదనే ఆధారపడి ఉంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని కాటాపురం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా సేవలు అందిస్తున్నారు. కానీ సరైన వైద్యసామాగ్రి లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. జనరల్ మందులే వాడుతున్నారు. జిల్లా కేంద్రం నుండి సరఫరా చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆసుపత్రి నిర్మించినప్పటికి జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య డీఎం అండ్ హెచ్‌వో అప్పయ్య పదే పదే వచ్చి పర్యవేక్షణ చేసేది. ఇప్పుడేమో ఎవ్వరూ రావడం లేదంటున్నారు. ప్రజాప్రతినిధులు సర్కారు దవాఖానాలను పట్టించుకోలేదు. ఉన్నతాధికారులు కన్నెత్తిచూడరు. కనీసం పాలకపక్షం నాయకులు మండల ఎంపీపీ, జడ్పీటీసీ పట్టించుకుని దవాఖానా బాగోగులను ఉపయోగపడే విధంగా చూడకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. వారం రోజులుగా విషజ్వరాలు, డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నా రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. రోగులతో ఆసుపత్రి కిక్కిరిసిపోతుంది. జిల్లా కలెక్టర్ పట్టించుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని కొడిశెల ఆరోగ్య కేంద్రం నిర్వహణ ఆధ్వానంగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి.

## చాకలి ఐలమ్మ గొప్ప యోధురాలు

### హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్... విగ్రహ స్థాపన ప్రారంభం

**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**

ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామంలో మంగళవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి గ్రామస్తులు మేదావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.స్వతంత్ర భారతదేశంలో చాకలి ఐలమ్మ గొప్ప సూర్తినిచ్చారని కొనియాడారు.సర్వాయి పాపన్న మొదలగు వారు దేశంలో తెలంగాన సాయుధ పోరాటంలో పాల్గొని బ్రిటిష్ వారిని,నిజాం పాలకులను తరిమికొట్టిన గొప్ప వీరవనిత అని అన్నారు.కార్యక్రమంలోజడ్పీ చైర్మన్ మారపల్లి సుదీర్‌కుమార్,ఎంపీపీ మేకల స్వప్న,వైస్ ఎంపీపీ తంగడ నగేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బూరుగుల రామారావు, ఎంపీటీసీలుమండల అధ్యక్షులు కడారీ రాజు,మండల అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువజన సంఘాలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఓ యువకుడు అదృశ్యమైనట్లు ఐనవోలు ఎస్సై నవీన్‌కుమార్ మంగళవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన నేల రాజు ఈ నెల 22వ తేదీన తన ఇంటి నుండి బయటకు వెళ్లాడు.అతడు మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు.దీంతో అదృశ్యమైన యువకుడి తండ్రి గట్టుమల్లు పోలీసులను ఆశ్రయించారు. గట్టుమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఓ వ్యక్తిపై కేసు నమోదు

**ఐనవోలు,ప్రభాతవార్త**

ప్రమాదానికి కారకుడైన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఐనవోలు ఎస్సై వంగాల నవీన్‌కుమార్ మంగళవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందగ్రామానికి చెందిన గడ్డల సురేష్ సోమవార ద్విచక్రవాహనంపై పని నిమిత్తం లింగమోరిగూడెం గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొని సురేష్‌తో పాటు మరోకరు తీవ్ర గాయాల పాలయ్యారు.దీంతో సురేష్ వదిన గడ్డల ఝాన్సీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నడికూడలో నల్లా పైపులైన్ పనులు

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆద్వర్యంలో నల్లా పైపులైన్ పనులు చేయడం జరిగింది.రోడ్డు విస్తరణలో పైపులైన్‌లు ద్వంసం కావడంతో గ్రామ ప్రజలు నీళ్ళ కోసం ఇబ్బందులు పడుతున్నందున ఈ సమస్యను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఎమ్మెల్యే నిదుల నుండి పైపులైన్ పనులు చేయడం జరుగుతుందన్నారు.గ్రామ సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి నిదులు సమకూర్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ రవిందర్‌రావు దన్యవాదాలు తెలియజేశారు.

## మరోసారిషాడో ఎమ్మెల్యే అన్నారంటే ఖబర్దార్ మొలుగూరి

### బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.సారంగపాణి

**సంగెం,ప్రభాతవార్త**

మరోసారి షాడో ఎమ్మెల్యే అన్నారంటే ఖబర్దార్ మొలుగూరి బిక్షపతి అంటూ సంగెం మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూటి సారంగపాణి,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతిని హెచ్చరించారు.పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధరా మ్రెడ్డి ఆత్మీయుడు వరంగల్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావుపై ఇటీవల గవిచర్ల గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సమైక్యవాది షాడో ఎమ్మెల్యే మండలాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు కావాలన్నాఆ యొక్క షాడోకే చెప్పాలని అంటూ బిక్షపతి పలు అనుచిత వ్యాఖ్యలు చేసిన దానిపై స్పందించిన బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూటి సారంగపాణి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.2009 అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా నువ్వు ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటీ చేసినప్పుడు సంగెం మండలానికి ప్రచారానికి వచ్చే క్రమంలో అప్పుడు టిడిపి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నిమ్మగడ్డ వెంకన్న ఇంటికి వెళ్లి ఆయనను గదవపట్టుకుని నన్ను గెలిపించామని నువ్వు నాతో ఉంటేనే నేను గెలుస్తానని ఇవి చేతులు కావు కాళ్లు అనుకో అంటూ బ్రతిమిలాడిన సంగతి అప్పుడే మర్చిపోతే ఎలా అంటూ ఘాటుగా విమర్శించారు.ఆ నాడు తెలంగాణ వాది నీకు అండగా ఉన్న నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇప్పుడు సమైక్యవాది ఎలా అవుతాడని నీకు సోయి లేదా అంటూనిన్ను గెలిపించింది నిమ్మగడ్డ అండగా ఉన్న సంగెం మండల ప్రజలేనని గుర్తు పెట్టుకో.వెంకన్న లేకపోతే నీవు చెత్తకుప్పలేమ్మడి చిత్తుకాగితాలు ఏరుకునేవాడివి.ఇంకోసారిషాడో ఎమ్మెల్యే అంటే పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే సంగెం మండలంలోకి అడుగు పెట్టలేవు అంటూ హెచ్చరించారు.జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూషాడో ఎమ్మెల్యే అంటే అందులోని అంతర్లీనమైన భావం ఏంటో మొలుగూరి బిక్షపతి చెప్పాలని ఒక ప్రజాప్రతినిధిగా చేసిన నీవు అతి వివేకమైన మాటలు మాట్లాడుట మానుకోవాలని హితువు పలికారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,మండల పార్టీ కార్యదర్శి జక్క మల్లయ్య,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడుగుండేటి బాబు,వరంగల్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సింహస్వామి,మాజీ ఎంపీపీ వీరచారి,స్తానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగార్జున శర్మ,స్తానిక ఎంపీటీసీ మల్లయ్య,మండల యూత్ అధ్యక్షుడు పి.పురోష్తోమరెడ్డి,మండల ఉప అధ్యక్షుడు సదయ్యగౌడ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,సోషల్ మీడియా అధ్యక్షులు,తదితర మండల నాయకులు పాల్గొన్నారు.



## నవరాత్రులతో కొనసాగుతున్న హిందూ సాంప్రదాయం

**వరంగల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

విద్యానగర్ కాలనీ ఏర్పాటు జరిగినప్పటి గణపతి నవరాత్రులతో హిందూ సాంప్రదాయాన్ని ముందుకు తీసుకు వెళ్లే విధంగా అప్పుడున్న పెద్దవాళ్లు 25 సంవత్సరాల క్రితమే ఏర్పాటుచేసిన వినయక ఉత్సవాలు ఇప్పటికి కొనసాగుతున్నాయని శ్రీరామ యూత్ సభ్యులు తెలిపారు. 25 సంవత్సరాల వార్షికోత్సవాన్ని హిందూ సాంప్రదాయ ప్రదంగా వినాయక చవితిని నిర్వహిస్తు కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పూజలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వినాయక నవరాత్రుల కార్యక్రమం శ్రీరామ్ యూత్ అధ్యక్షుడు ఐలు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీరామ్ యూత్ వ్యవస్థాపకులు సామాజికవేత్త అచ్చ వినోద్ కుమార్‌కు సన్మాన కార్యక్రమాన్ని చేసట్టారు. ఈ కార్యక్రమంలో సింగర బోయిన రాజు, గుడి కందుల రజనీకాంత్, గుడి కందుల క్రాంతికుమార్, డా.రమేష్, పోశాల రవి, తోట ప్రవీణ్, ఒర్సు పుల్లయ్య, తదితరులు కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.



# గుండెపోటుతో వ్యక్తి మృతి



**కేసముద్రం/మహబూబాబాద్, సెప్టెంబర్26, ప్రభాతవార్త**

గుండెపోటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన కేసముద్రం మండలంలోని అమినాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ బ్రాంచ్‌లో జీవిత భీమా సంస్థలో పనిచేస్తున్న ఆనంద్(హెచ్‌జిఏ) వాలిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు. అయితే ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం అతని తండ్రి పందుల రామనర్సు(75) గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసు కున్న స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిదులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. తనకున్న ఐదుగురు సంతానంలో ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తాను ఎంతో కష్టపడి తన పిల్లలకు ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులగా తీర్చిదిద్దారని గ్రామస్థులు చెబుతున్నారు. అతను అందరితో కలిసిమెలిసి ఉండేవాడని అతను లేని లోటు ఎవరు తీర్చలేరన్నారు. అతని సతీమణి కూడా గత నాలుగు సంవత్సరాల క్రితం మరణించినట్లు తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, జీవితభీమా సంస్థ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎబియం ప్రవీణ్, ఉద్యోగులు మంగ్యానాయక్, యాకుబ్‌అలీ, శంకర్, హన్మంతుబాబు, మల్లయ్య, ఏజెంట్‌లు బెల్లంకొండ శ్రీనివాస్, రంగ నర్సింహారావు, వీరంటి ముకేష్, నహీం, పాశం రమశ్రీనివాస్, జమీల్ తదితరులు ఉన్నారు.

## ప్రజాకర్షక పథకాలవైపు పాలకులు



**కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజాకర్షక పథకాలవైపు మాత్రమే పాలకులు ధృష్టి సారిస్తున్నారని, ప్రజల మౌళిక సమస్యల గురించి పట్టించుకున్నవారు లేరని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రమజీవుల కష్టం దోపిడికి గురవుతున్నదన్నారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో తునికాకు కూలీల బోనస్ డబ్బులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాల కొరకు పేదలు చేస్తున్న ప పోరాటాలను నీరుగారుస్తున్నారన్నారు. ధరల పెరుగుదలతో సామాన్యుడి బ్రతుకు కడు భారంగా మారిందన్నారు. డబుల్‌బెడ్‌రూం, గృహలక్ష్మి ద్వారా నిజమైన అర్హులకు లబ్ది జరగడం లేదన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పూర్తి స్థాయిలో హక్కుపత్రాలు ఇవ్వలేకపోయారన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తమ సమస్యల సాధన కొరకు పేదలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, సాయిలు, సూరయ్య, జానీ, వెంకన్న, రాజు, శ్రీను, మురళి, పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త**

మండలంలోని సప్పిడిగుట్టతండ గ్రామానికి చెందిన సపావత్ రేణుక ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కాలేజీలో రెండవ సంవత్సరం ఫీజు కట్టలేక చదువు మానేసే సమయంలో విషయం తెలుసుకున్న ఎస్.ఎఫ్.హెచ్.సి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మోహన్ దాతల సహకారంతో ఆర్థికసాయం అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో అవినాష్, డాక్టర్ రాజేందర్, శివగంగా, మూడావత్ రమేష్, జగన్‌నాయక్, సంజయ్‌నాయక్, కిరణ్ కుమార్ చౌహాన్, భూక్య కిరణ్, శశికళ తదితరులు ఉన్నారు. రేణుక మాట్లాడుతూ తనకు ఆర్థికసాయం అందజేయడంలో కృషిచేసిన ఎస్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్‌కు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గడప గడపకు 6 హస్తం గ్యారంటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య అధ్యక్షతనలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 29న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే గడప గడపకు 6 హస్తం గ్యారంటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశాన్ని ఏర్పాటు చేసిన మండల జిల్లా కానంరగెస్ నాయకులు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.ఆయుబ్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి పూజారి సురేందర్ బాబు, కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు, మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కరుగోతుల నర్సయ్య ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య, పూజారి సురేందర్ బాబు మాట్లాడుతూ.. తుక్కుగూడలో జరిగిన విజయభేరీ భాఈర బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని 6 గ్యారంటీ పథకాలను ప్రకటించడం జరిగిందని, వీటిని నియోజకవర్గాలలో గడప గడపకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ.గౌస్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు ఎండి.రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.లాల్, మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కారుబోతుల నర్సయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధికా, మహిళా మండల అధ్యక్షురాలు, ఉపసర్పంచ్ కర్ల అరుణ, మండల అధికార ప్రతినిధి అక్బర్ పాషా, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కీ, తాళ్లపెల్లి నరేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న కమిషనర్‌కు చిత్తశుద్ధి లేదు

**నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

డెంగ్యూ మరణాలకు అడ్డగా మారిన నర్సంపేట పట్టణం,ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న కమిషనర్‌కు కనీసం చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని 13 వార్డులో 4 సంవత్సరాల బాలుడు డెంగ్యూ వ్యాధితో మంగళవారం మృతి చెందగా గత 10 రోజుల క్రితం పసుల విక్కి అనే 28 ఏళ్ల యువకుడు మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు.నర్సంపేట పట్టణంలో పారిశుధ్యంపై మున్సిపాలిటీ కమిషనర్ నాయిని వెంకటస్వామికి ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదని రోడ్లన్నీ బురదమయమై,చెత్తాచెదారంతో.పట్టణమంతా దుర్గంధంతో,దోమల సైర విహారం చేస్తూ డెంగ్యూ,మలేరియా వ్యాధులు సోకి ప్రాణాలు కోల్పోతున్న కమిషనర్ మొద్దు నిద్రపోతున్నాడని గత రెండు రోజుల క్రితం జరిగిన మున్సిపాలిటీ అత్యవసర సమావేశంలో తాము ప్రశ్నించిన నిర్లక్ష్యం వహిస్తున్నాడని అభివృద్ధి విషయంలో బాధ్యతారాహితంగా వ్యవహరిస్తూ కనీసం బ్లీచింగ్ పౌడర్, స్ప్రే, ఫాగింగ్ వంటివి చేయించడం లేదని ప్రశ్నించినప్పటికీ చలనం లేకుండా ప్రజలు పిట్టాల్లా రాలిపోతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. పరిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్న నర్సంపేట, మున్సిపాలిటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.






## పురుగుల మందు తాగి వృద్ధ మహిళా ఆత్మహత్య

**నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతావార్త**



మద్యం మత్తులో ఓ వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది.కుటంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం ఆసరవెల్లి గ్రామానికి చెందిన బానోతు మంగమ్మ(65) గత కొంతకాలంగా మద్యానికి బానిస అయింది.తన పెద్ద కోడలు ఇటీవల తిట్టిందని మద్యం మత్తులో మనస్థాపం చెంది ఈ నెల 25 సోమవారం రోజు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి పడిపోయింది.గమనించిన తన కుమారులు నాగరాజు వెంటనే నర్సంపేట ఏరియా అసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా అక్కడి వైద్యులు విషమించింది అని పేర్కొనడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెల్లి చికిత్స చేయిస్తుండగా మంగమ్మ మృతి చెందింది.మృతురాలు కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నయనాల నగేష్ పేర్కొన్నారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి

### -పశువులను కాపాడుకోవాలి



**దుగ్గొండి, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పశువు సంపదను పెంపొందిచుకోవాలని ఎంపిటిసి మామునూర్ సుమన్ అన్నారు.మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం పశు సంవర్ధన శాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.అనంతరం 86 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి పశువులకు మందులు పంపిణీ చేశారు.నట్టల మందులు ఉచితంగా పంపిణీ చేశారు.పశువులకు కృత్రిమ గర్భదారణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజబాబు, పశువైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్, బాలాజీ, శారద, కార్తీక్, గోపాల మిత్ర సూపర్వేజర్ ఎండి జహంగీర్, కుమారస్వామి, అక్బర్, ప్రసాద్, రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో బాలుడు మృతి



**నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో డెంగ్యూ జ్వరంతో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.పట్టణంలోని 13వ వార్డుకు చెందిన అవేస్ కుమారుడు మినహాజ్ (9),రెండవ తరగతి చదువుతున్నాడు.బాలుడికి వారం రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానికంగా చికిత్స చేయించారు.అయినా నయం కాకపోవడంతో వరంగల్ ఎంజీఎంలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..

**-ప్రజాచైతన్య యాత్రలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గంలో 70సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని బిఆర్ఎస్ పాలనలో ఊదేండ్లలో చేసి చూపించిన చరిత్ర తమదని బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మల్హర్‌రావు మండలం లోని తాడిచర్ల, పెద్దతూండ్ల, కొయ్యూరు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర రెండవ రోజు కొనసాగింది. ఈసందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మీబిడ్డగా రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 70సంవత్సరాలు మంథని నియోజకవర్గంలో తండ్రి, కొడుకులకు 40సంవత్సరాలు అధికారాన్ని కట్టబెడితే ఈప్రాంతంలో ఉన్న ప్రజా సమస్యలను విస్మరించారని, కేవలం ఐదేండ్లలో ఎమ్మెల్యేగా నేను చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. తాడిచర్ల మానేరు వంతెన నిర్మాణం నుండి మొదులకొని, శాత్రాజ్‌పల్లి వంతెన నిర్మాణం, కిషన్‌రావు పల్లె రహదారి ఫారెస్టు క్లియరెన్స, సబ్‌స్టేషన్‌ల నిర్మాణం పూర్తి చేసి రైతులకు నాణ్యమైన 24గంటల కరెంటు సరఫరా అందజేసిన చరిత్ర తమదని గుర్తు చేశారు. మరోమారు ఎన్నికల ముందు డబ్బు సంచులతో గెలవాలని చూస్తున్నారని, బిసీ బిడ్డను ఒక్కసారి ఎమ్మెల్యే ఐతే ఓర్వలేక హైదరాబాద్ కేంద్రంగా అనేక కుట్రలకు తెరలేపుతూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ప్రజలు కేసిఆర్ పాలనలో కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్, రైతుబంధు, భీమా, దళిత బంధు, గృహలక్ష్మీ లాంటి అనేక పథకాలను దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్,



పిఏసిఎస్ ఛైర్మన్ ప్రకాష్ రావు, రైతు సమర్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసన రావు, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, గోనె పద్మ, విజయ-నాగేశ్వర రావు, సిద్ధి లింగయ్య, మమత, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, మండల పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, దేవర్నేని రాజేశ్వర్ రావు, మాజీ మండల అధ్యక్షుడు ఎండి తాజోద్దీన్, వాల యాదగిరి రావు, అక్కపాక సమ్మయ్య, బండి రాజయ్య, తాండ్ర మార్కు, బాలయ్య, రాజయ్య, సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్‌లోని వలసల పర్వం..

**-భారీగా చేరుతున్న కాంగ్రెస్, బిజెపి శ్రేణులు**



**మహాముత్తారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ, బిజెపి శ్రేణులు ఆపార్టీని వీడి బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. యామన్‌పల్లి, జీలపల్లి, దౌత్‌పల్లి, పెగడపల్లి గ్రామాలకు చెందిన యువజన నాయకులు, మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ సమక్షంలో వారు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జడ్పీ ఛైర్మన్ పుటటన మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, అధికార ప్రతినిధి బోడ బాలాజీ నాయక్, రైతుబంధు అధ్యక్షుడు మార్క రాముగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, కాటారం రెవెన్యూ డివిజన్ అధికార ప్రతినిధి బానోత్ జగన్ నాయక్, రూపా నాయక్, జగపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతను సంతరించుకున్న ఆదర్శనగర్

**-చెస్ జూనియర్ విభాగ పోటీల్లో హోరాహోరి**

**-విజేతలకు బహుమతులను అందించిన కమిటీ నిర్వాహకులు**

**కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కమిటీ నిర్వహకులు చెస్‌పోటీలు హోరాహోరీగా సాగాయి. అదేవిధంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతిని ప్రతిష్ఠించిన నాటి నుండి కుల, మతాలకు అతీతంగా ప్రతి రోజు పూజలు, వివిధ కార్యక్రమాలు ఆధ్యాత్మికతను సంతరించుకుంటున్నాయి. అందరూ కలిసి భజన కార్యక్రమాలు చేస్తూ గణనాధున్ని దర్శించుకుంటున్నారు. ప్రతి రోజు అన్నదానం,



ఇతరత్రా పదార్థాలను పంపిణీ చేస్తూ ఆదర్శనగర్ కాలనీ వాసులు పండగ తమ ఐక్యమత్యాన్ని చాటుతున్నారు. గణపతి ఉత్సవాలలో భాగంగా చెస్ పోటీలను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, తహాశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఆదర్శనగర్ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్ ప్రారంభించారు. జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గంట హేమంత్, ద్వితీయ బహుమతి సూదాటి సాయి లిఖిత్ విజేతలుగా నిలువగా వారికి బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా నేటి పులిహోర కోసం తమవంతుగా 25కిలోల బియ్యం దానికి సరిపడా సామాగ్రిని ముదుసు లక్ష్మయ్య-స్రవంతి దంపతులు అందజేశారు. ఈసందర్భంగా స్రవంతి-లక్ష్మణ్ దంపతులకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆదర్శనగర్ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్, ఉపాధ్యక్షులు దాసరి గట్టయ్య, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, సంతోషం శ్రీనివాస్ రెడ్డి, బండం శ్రీధర్ రెడ్డి, మల్లిఖార్జున్, నందు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదు

**-రెండవ రోజు కొనసాగిన ఆశాల నిరవధిక సమ్మె**

**కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేపట్టిన ప్రభుత్వ యంత్రాంగం చీమకుట్టనట్లు వ్యవహరించడం సరి కాదని కాటారం మండల ఆశా వర్కర్‌లు అన్నారు. ఆశా వర్కర్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంకు రెండవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తమ న్యాయమైన డిమాండ్ల అయిన కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, దీంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంటి వెలుగు, లెప్రసీ, మలేరియా, టిబి తదితర బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలకు తెగించి తమ విధులను నిర్వర్తించామని, తమ గుర్తింపు తగ్గ కనీస వేతనాలను ప్రభుత్వం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈనిరవధిక సమ్మెలో మండలంలోని ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయాలి

**కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నేడు కాటారం కాటారం మండలంలోని దేవరాంపల్లి, శంకరాంపల్లి, ధన్వాడ, కాటారం, పోతుల్వాయి, చింతకాని, మహాముత్తారం మండలంలోని కొర్లకుంట, దొబ్బలపాడులో మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ చేపట్టే ప్రజా ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయాలని మంగళవారం ప్రకటనలో కోరారు. ఈకార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

కాటారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం మండలకేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ హాజరయ్యారు. వీరనారి చాకలి ఐలమ్మ సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, సంతోష్,రజక సంఘం బాధ్యులు గుండ్లపెల్లి అశోక్, ముసాపురి ఐలయ్య, బిసీ సంఘం బాధ్యులు విజయగిరి సమ్మయ్య, ఆత్మకూరి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్లో యువసేన యూత్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద స్థానిక యువత నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటి కిషన్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో గుంతల రోడ్డు మరమ్మత్తు

**-అభినందించిన సమీప గ్రామాల ప్రజలు**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రం శివారు రేవులకుంట సమీపం నుండి లెంకాలపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గత కొంతకాలంగా గుంతల మాయమై వచ్చిపోయే వాహన దారులకు,పాదాచార్లకు ఇబ్బంది కలుగుతున్న ఈ రహదారిని



పట్టించుకునే నాధుడు కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లెంకాలపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి శివప్రసాద్ తన సొంత ఖర్చులతో గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఇబ్బందికరంగా మారిన గుంతలను పూడ్చడంతో సమీప గ్రామాల ప్రజలు శివప్రసాద్‌ను అభినందించారు.

# తెలంగాణ ప్రభుత్వంలోనే చాకలి ఐలమ్మకు తగిన గుర్తింపు

### ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**హన్మకొండ,ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వంలోనే చాకలి ఐలమ్మకు తగిన గుర్తింపు లభించిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.మంగళవారం న్యూ శాయంపేటలో చాకలిఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ విప్ హాజరై మాట్లాడారు.గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సమయంలో తెలంగాణ వస్తే ఏమొస్తది అన్ని చెప్పిన వారికీ తెలంగాణ వస్తే అన్ని వర్గాల వారికీ ఆత్మగౌరవంతో పాటు భవనాలను, ఆర్దికంగా బలపడడానికి కూడా ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.సమైక్య రాష్ట్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలంటే వద్దన్నారని అదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనతో పాటు భవన నిర్మాణం కోసం అనేక నిధులను వెచ్చించామని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్,తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్,వరంగల్,హన్మకొండ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య,సిక్తా పట్నాయక్,స్తానిక కార్పొరేటర్, రజక ప్రజా ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.



# వరంగల్ పశ్చిమ భూ కబ్జాల్లో ఫస్ట్ స్థానం

### హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి

**హన్మకొండ,ప్రభాతవార్త**

తెలంగాణలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం భూ కబ్జాల్లో మొదటి స్థానంలో ఉందని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అతని అనుచరులు భూ కబ్జాలు మితిమీరుతున్నారని



ఎక్కడ ఖాలిస్థలం కనబడితే అక్కడే కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటి వరకు బిఆర్ఎస్ నాయకులు ఇల్లీగల్ కబ్జాలు పెడుతే ఇప్పుడు మాత్రం లీగల్‌గానే భూ కబ్జాలు పెడుతున్నారన్నారు.ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ బినామి పేర్లతో ప్రభుత్వ స్థలాలు మొత్తం కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.ఎఫ్‌టిఎల్ భూములు, చెరువులు కుంటలు బిఆర్ఎస్ నాయకులకు కబ్జాలు చేసి నిర్మాణం చేస్తున్నారన్నారు.ప్రభుత్వ స్థలాలు అన్యాక్రత్తం అవుతుంటే అధికార యంత్రాంగం ఎందుకు చూస్తోందని ప్రశ్నించారు. చిల్లర రాజకీయలు,మీ పద్దతి మార్చుకోండి మా జోలికి వస్తే వేరే విధంగా ఉంటుందని హెచ్చరించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్,జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లాబేగ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరళ,ఓబిసి అధ్యక్షుడు బొమ్మతి విక్రం,జిల్లా అధ్యక్షురాలు గుంటిస్వప్న, రహీమున్ని సాబేగం,యువజన రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి,జిలా అధ్యక్షుడు పల్లకొండ

# ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి



### హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి

### ఆశా వర్కర్ నిరవధిక సమ్మెకు సంఘీభావం

**హన్మకొండ,ప్రభాతవార్త**

ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం హన్మకొండ జిల్లాలో ఏకశిలా పార్కు వద్ద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మెను కొనసాగిస్తున్నారు.ఈ సమ్మెకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం శ్రమిస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.రాష్ట్రంలో సుమారు 28వేల మంది ఆశావర్కర్స్ పని చేస్తున్నారని వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందినవారన్నారు.వీరుఎప్పటికప్పుడు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వం ఆదేశించిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు.ముఖ్యంగా కరోనా సమయంలో ఆశావర్కర్లు ప్రాణాలకు తెగించి కరోనా నియంత్రించడంలో పాత్ర పోషించారన్నారు. కాని రాష్ట్రం ప్రభుత్వం ఆశావర్కర్లను గాలికొదిలేశారన్నారు.జిఎన్ఎం పోస్టుల్లో ఆశలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్,నగర కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి బొంత సారంగం,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్, నేహల్,జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు,నాయిని ఉదయరెడ్డి,ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షుడు రాగుల రమేష్,జిల్లా అధ్యక్షుడు దరు మల రామ్మూర్తి,ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జనం నిర్వహించాలి

### -ఎస్సై దేశిని విజయ్ కుమార్



**రాయపర్తి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్సై దేశిని విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని సన్నూరు, ఊకల్, గ్రామాల చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నిమర్జనోత్సవానికి డిజే సౌండ్ సిస్టం వినియోగించడం నిషేదం అని తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్దలతో పూజలు నిమజ్జనంకు వెళుతున్న క్రమంలో ప్రజలందరూ భక్తిశ్రద్దలతో నిమజ్జోత్సవం నిర్వహించుకోవాలని తెలిపారు.డీజే సిస్టం వినియోగించినటువంటి వారిపై కేసు నమోదు చేసి డీజే సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా నిమర్జనం ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టం వాడినా,మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.నిమర్జనం సమయంలో సాధారణ ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని కోరారు.నిమర్జన ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నలమాస సారయ్య, కుంచారపు హరినాథ్, పంచాయతీ కార్యదర్శి శాంతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో గణనాధుడికి ప్రత్యేక పూజలు

**పర్వతగిరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్, గౌడ సంఘం,అభ్యుదయ యూత్, ఆర్యవైశ్య సంఘం, పద్మశాలి సంఘం,అల్లూరి యువజన సంఘం, గజముఖ సంఘం, రజక సంఘంలలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించి ప్రత్యేక పూజలను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రదాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, వివిధ సంఘాల సభ్యులు శ్రీరాములు, కిరణ్, మడ్డి వంశీ, మద్దెల మనికంఠ చిదురు శంకర్, చెనమాల అనిల్, మధు, ప్రదీప్, రాహుల్, ప్రశాంత్, శివాజీ, భిక్షపతి, ప్రసాద్, సత్యనారాయణ, విజయ్ కుమార్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, రవి, మొగిలి, ఐలయ్య, కుమారస్వామి, రఘు విక్రమ్, లక్కీ, మణి, నితిన్ పాల్గొన్నారు.






# ఎస్‌డీఎల్‌సీఈ క్రాస్ వద్ద కాంట్రాక్టు అధ్యాపకుల మానవహారం



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విదులును బహిష్కరించి యూనివర్శిటీ పరిపాలన భవనం నుంచి ర్యాలీగా వెల్లి ఎస్‌డీఎల్‌సీ క్రాస్ రోడ్డు వద్ద మానవహారం చేయడం జరిగింది. ఈ మానవహారం నుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జరుపుల చందులాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ రఘువర్ధన్‌రెడ్డి, ఆర్‌డి ప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, వెంకటేవ్వర్లు, వందనశ్రీ, కల్పన, శ్రీలత, స్వప్న, మంజుల, రాజశ్రీ, రాజేష్‌రెడ్డి, రమేష్, అమరేందర్‌రెడ్డి, శివప్రసాద్, వైసీ, రాజన్‌బాబు, కుమార్, డాక్టర్ గడ్డం కృష్ణ,డా.బ్రహ్మయ్య, వాణిశ్రీ, కిషన్, సాహితి, సలోని, నీలిమ, కవిత,భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్,రుమానా, ఫరీనా తదితరులు పాల్గొన్నారు.

# ధీరవనిత చిట్యాల ఐలమ్మ



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

ధీర వనిత చిట్యాల ఐలమ్మఅని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాల పరిపాలన భవన ప్రాంగణంలో విశ్వవిద్యాలయ బీసీసెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 128వ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. నేటితరం ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్తులు పాల్గొన్నారు.

**- వీరనారి చాకలి ఐలమ్మ..: డా.తిరునారి శేషు**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తికోసం విముక్తి కోసం పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని అర్ధశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ తిరునారి శేషు కొనియాడారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ విద్యార్థిసంఘం అధ్యక్షులు మదన్ చంద్రబోస్ అధ్యక్షతన జరిగిన ఐలమ్మ జయంతి కార్యక్రమంలో డాక్టర్ శేషు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జితేందర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహార చెక్కుల పంపిణీ



**పర్వతగిరి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం ఇస్లావత్ తండ గ్రామ క్లస్టర్ పర్వతగిరి రెవెన్యూ అందరికీ పంట నష్టపరిహారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీర్యా, వార్డ్ సభ్యులు భూక్యా సరోజ, సునీత, వెంకన్న, రవీందర్, ప్రమీల, ఏఈవో, ప్రజలు ఇస్లావత్ రామ భద్రు, మోహన్, సుమన్, యాకు దేశీరం రామ్‌చంద్రు, మంగు లాల్, మూడు దాని శ్రీను పాల్గొన్నారు.గిరిజన తండలో కొన్ని సంవత్స రాల తర్వాత రైతు ముఖంలో సంతోషం సంబరాలు చేసుకున్నారు.

# ఘనంగా చిట్యాల(చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలు

**నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వారి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర రెడ్ కో సంస్థ చైర్మన్ వై సతీష్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల (చాకలి) ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటీ తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చిట్యాల ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న సందర్భంగా వారి త్యాగాలను పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. చిట్యాల ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్థంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. దేశంలో మరెక్కడ లేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని చెప్పారు. సబ్బండ కులాల జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మకంగా అభివృద్ధి పరుస్తోందని, బీసీ, ఎంబీసీల మహిళల సంక్షేమం కోసం తమ కృషి కొనసాగుతునే ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ అండ్ పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రజక సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో..**



గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మన జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు చాకలి ఐలమ్మ జయంతిని మహబూబాబాద్ జిల్లా గౌడ సంఘం హాల్లో జరపడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి బుడిగే భద్రసేన గౌడ్, గడ్డం సమ్మయ్య గౌడ్, అధికార ప్రతినిధి లింగాల వీరభద్రం గౌడ్, గౌరవాధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బొమ్మగాని మహేష్ గౌడ్, కోశాధికారి గాడిపెల్లి శేఖర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

నాటి రజాకార్ల ఆగడాలను అరికట్టేందుకు తొలి తెలంగాణ ఉద్యమ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మని ఆమె ఆశే సాధన కోసం నేటి సమాజం కృషి చేయాలని ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలను మండల కేంద్రంలోని రజక సంఘం మండల శాఖ అధ్యక్షుడు ధర్మారం సాంబయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆ మహానుభావురాలు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ సునీత మాట్లాడుతూ సామాజిక న్యాయం స్వాతంత్ర్యం కోసం పోరాడి అనేక ఉద్యమాలు చేసిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎంతో దోహద పడిందన్నారు. నాడు తెలంగాణ రైతాంగం కోసం పోరాటంలో



ముందుండి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడే పోరాడి ప్రజలను చైతన్యవంతం చేసిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, రజక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ఎస్ మండల కో ఆర్డినేటర్ గోనెల పద్మానరహరి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యురాలు ఎండి నజీమా నన్నే సాహెబ్, దళిత సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు, రజక సంఘం మండల శాఖ నల్లబెల్లి గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

చాకలి ఐలమ్మ ఆశయాలను ఆవదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూర్ గ్రామంలో మంగళవారం చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం నిరుపేదల కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిగిసి కొంగర అరుణ రవి, రజక సంఘం అధ్యక్షులు రమేష్, కుమారస్వామి, పూర్ణచందర్, శ్రీనివాస్, కొము రయ్య తదితరులు పాల్గొన్నారు.

మంబడంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల్లో మంగళవారం చాకి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేదేందర్, ఉపాధ్యాయులు రాజు, సుకుమర్, సోమరాణి, సురేష్, సమత, కోటి, కిరణ్, బషీర్, రమేష్, వీరేందర్, సందీప్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 26,న ప్రభాతవార్త**

జిల్లాలో ఉన్న గౌడ కులస్థులను ఏక తాటిపై తీసుకొని తమ సత్తాను పాలకులకు చాటేందుకు హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లో అక్టోబర్ 1 గౌడ జేఏసి ఆధ్వర్యంలో గర్జన సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లా జేఏసి కన్వీనర్ పులి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో గీతా పారిశ్రామిక సంఘం భవనంలో సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్య గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులంలో వివిధ సంఘాలు ఉన్నందున ఒకే సంగంగా ఉండేందుకు జేఏసీ ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో 60 లక్షలు ఉన్న గౌడ కులానికి చెందిన వారు నలుగురే ఉన్నారన్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సంగతితమై గర్జన సభకు అధిక సంఖ్యలో గౌడ్లు హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి తాళ్లపెల్లి కుమార్ గౌడ్, జేఏసీ నాయకులు కురిమిళ్ల శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్, కొయ్యేడి కొమురయ్య గౌడ్, గండు వెంకటేశ్వర్లు గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, వేముల ఐయిలు సమ్మయ్య గౌడ్, బొమ్మగాని కుమారస్వామి గౌడ్, కోల వెంకన్న గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, మద్దెల సదానందం గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, జూలూరి సత్యేందర్ గౌడ్, గిరగాని రాజు గౌడ్, మొగాలాగని సురేష్ గౌడ్, పాలకుర్తి కృష్ణ గౌడ్, గండి సంతోష్ గౌడ్, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, యాకెంతం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశం అమలుపరిచి ప్రభుత్వ భూమి రక్షించాలి

**-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో**

**నెక్కొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**





కలెక్టర్ ఆదేశం అమలుపరిచి ప్రభుత్వ భూమి రక్షించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో చేశారు. గత 8 రోజులుగా తాసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కలెక్టర్ ఆధేశాలను అమలు పరచకపోవడంతో విసికెత్తిన సిపిఎం నాయకులు అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేశారు. తాసీల్ధార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో గల ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 436 మరియు 32లో గల భూమిని రక్షించడంలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కాపాడాలని రెవెన్యూ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టిన సిపిఎం నేతలపై కేసులు పెట్టిన శ్రద్ద ప్రభుత్వ భూమిని రక్షించడంలో లేకపోవడం దురదృష్టకరమైన్నారు. నెక్కొండలో జరుగుతున్న ఈ దారుణ పరిస్థితులను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పలుకుబడి కలిగిన నేతలు మోకాలా డుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వ భూమిని రక్షించి అక్రమంగా రైతు బంధు పొందుతున్న బొబ్బల యాదవ రెడ్డి పై చర్యలు చేపట్టి 436 మరియు 32లలో గల భూములను ఆక్రమించి ఏదేచ్ఛగా సాగు చేస్తున్న అతనిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు పలస ముత్తయ్య, అశోక్, పేదలు అనిత, కవిత, రాధ, మొత్తమ్మ, యాదమ్మ, శాంతమ్మ, యాకయ్య, సౌమ్య, సర్ధార్ ప్రతాప్ మరో 50 మంది పేదలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## జల్లిలో మహా అన్నదాన కార్యక్రమం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని జల్లి గ్రామంలో గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. జల్లి గ్రామానికి చెందిన నర్సంపేటలోని ప్రముఖ శ్రీధర్ కిరాణం నిర్వాహకులు కొడకండ్ల భిక్షపతి, కొడకండ్ల శ్రీధర్-రజిని, కొడకండ్ల వినయ్ ప్రియాంక, కొడకండ్ల శ్రీనివాస్ సుష్మ దంపతులు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్తులకు, భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గణపతి యూత్ అధ్యక్షులు ఇంధ్ల సునీల్, ఉపాధ్యక్షుడు తండ రమేష్, క్యాషియర్ వంగపండ్ల చిన్నరాజు, కమిటీ సభ్యులు జంపాల భాస్కర్, పిల్లల వీరన్న, మంద శంకర్, పొలిశెట్టి సతీష్, మెంద విజేందర్, కేతిడి దేవా, దేశెట్టి సురేష్, గందె అభిలాష్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని గురిజాల గ్రామంలో మంగళవారం చీర్స్ పౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్, మధురవాణిలు వృద్ధులు, పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాస్ట్రెట్ చైర్మన్ రెవ ఇనుగుల సహోదర్, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల ఆశోక్ గౌడ్లు మాట్లాడుతూ బీదలను, వృద్ధులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. దుప్పట్లు పంపిణీ చేసిన చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్ గౌడ్, మధురవాణిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ నరసయ్య, ఆముదాల సుమలత, చిన్నపెల్లి కమల, పాామునూరి సంగీత, సౌందర్య, సరిత, అఖిల, మేకల సరిత ఉన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎస్సై తోట మహేందర్ జన్మదినం సందర్భంగా వనప్రేమి అవార్డు గ్రహీత నల్గొండ సమ్మయ్యతో కలిసి ఎస్ఐ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. వేడుకల సమయాల్లో గుర్తుగా మొక్కలు నాటడం ఎంతో మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణమూర్తి, స్వామీ, శశి కుమార్, స్వామి, క్రాంతి కుమార్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో దోమల మందు పిచికారి

**నెక్కొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని నాగారం గ్రామంలో మంగళవారం దోమల మందు పిచికారి చేశారు. గ్రామంలో సీజనల్ డెంగ్యూ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో నివారణ చర్యలు చేపట్టారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వ ర్యంలో గ్రామంలోని బుడిగజంగాల కాలనీలో దోమల మందులు ఇల్లులు తిరిగి పిచికారి చేశారు. ఈ మేరకు నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో రోజువారి జర సర్వే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మ, ప్రవళిక, ఆశ కార్యకర్తలు అరుణ, కళ్యాణి పాల్గొన్నారు.

# గులాబి గూటికి చేరనున్న పొదెం

**ఈ నెల 28 చేరికకు ముహుర్తం ఖరారు**
**మంత్రి హరీష్ రావు సమక్షంలో చేరికలు**
**క్రిష్ణ ప్రసాద్ చేరికతో బిఆర్ఎస్‌కు బలం**
**పార్టీలో సముచిత స్థానం ఇస్తామన్న అధిష్టానం**

**ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రా ష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి ముందస్తు రిటైర్మెంట్ తీసుకున్న పొదెం క్రిష్ణ ప్రసాద్ బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు ఆయన చేరికకు ముహర్తం ఖరారైనట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నెల 28 వ తేదీన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ములుగు కు వస్తున్న నేపథ్యంలో వారి సమక్షంలో క్రిష్ణ ప్రసాద్‌తో పాటు ఆయన అనుచరులు గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఉపాధ్యాయుడిగా, టిఎస్ టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆదివాసీ సంఘం నాయకుడిగా ప్రజలకు ఎంతో సేవచేసిన కారణంగా ఆయనకు ములుగు ప్రాంత ప్రజల్లో మంచి పేరుంది. తన 37 సంవత్సరాల ఉపాధా ్యయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులకు విద్యా బోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. గత కొనే ్నళ్లుగా రాజకీయ అభిరుచి కలిగి ఉన్న పొదెం క్రిష్ణ ప్రసాద్ రెండేళ్ల సర్వీసును తా ్యగం చేసి, రాజకీయాల్లో ప్రవేశించి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఇది గమనించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ రావు, ప్రత్యేక చొరవ చూపి ఆయనను బిఆర్ఎస్ పార్టీలోకి రావాల్సిందిగా కోరారు. మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌లతో మాట్లాడించి, పార్టీలో చేరితో ఆయనకు సముచితన స్థానం కలి ్పస్తామని హామీ ఇచా ్చరు. దీనితో పొదెం క్రిష ్ణ ప్రసాద్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసిఆర్ నేతృత్వంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఆయన రాష్ట్రం ఏర్పాటు తరువాత ఆదివాసీలకు, ఉపాధ్యాయులతో పాటు వివిధ వర్గాలకు సేవచేస్తూ మరింత దగ్గరయ్యాడు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోదరుడి కుమారుడైన పొదెం క్రిష్ణ ప్రసాద్ కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు. గత ఏడాది కాలం నుండి ఆయన ఒక దశలో బిఆర్ఎస్ పార్టీ నుండి ములుగు ఎమ్మెల్యే టికెట్‌ను బలంగా ఆశించాడు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ములుగు జడ్పీ చైర్మన్‌ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడంతో అసెంబ్లీ టికెట్ విషయంలో ఆశలు వదులుకున్నాడు. ఏదీ ఏమైనా ముందస్తూ రిటైర్మంట్ తీసుకొని ఏదో ఒక బలమైన పార్టీలో చేరి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 17 ములుగు లీలా గార్డెన్‌లో సుమారు 2 వేల మంది తన అభిమానులతో పదవీ విరమణ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు హాజరయ్యారు. అయితే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం క్రిష్ణ ప్రసాద్‌కు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పించి

# ములుగు వార్త

## అన్నదానం మహాదానం..



**ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువసేన యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ యూనిస్ కులమతాలకతీతంగా భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కులమతాలకు అతీతంగా గణపతి పూజ చేయడం జరిగిందని, భగవంతుడు వివిధ రూపాల్లో ఉన్న అందరికీ ఒక్కడే దేవుడని తెలిపారు. దేశంలో అందరు జరుపుకునే కొన్ని పండుగలలో గణపతి నవరాత్రులు పెద్ద ఉత్సవమని, ఈ ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొని, గణనాథుడి కృపకు పా త్రులవుతారని అన్నారు. అంతే కాకుండా గణపతి నిమజ్జనం రోజున ముస్లింల పండుగ అయిన మిలాద్ ఉన్ నబీని ఒకరోజు వాయిదా వేసుకొని జరుపుకుంటున్నామని తెలిపారు. దీనితో హిందూ ముస్లింలు అంతా ఒక్కటే అనే నినాదంతో కలిసి ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూనిస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణపతి విగ్రహం దాత బొల్లు సుజాత, సారంగపాణి తో పాటు, కమిటీ సభ్యులు బలుగూరి సంజీవ, శ్రీధర్, నరేందర్, రాంబాబు, దిలీప్, గణేష్, శ్రీకాంత్, రఘు, మహేష్, సందీప్, రవివర్మ, ప్రభుదాస్, యువరాజ్, కార్తీక్, లడ్డు, బద్రి పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 26, ప్రభాతావార్త:**
మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పాలా భిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని మహిళలకు బాటలు వేసిన విప్లవ మహిళ స్వతంత్ర సమరయోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, పీఏఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీబాబా, తాడూరి రఘు, పెండ్యాల ప్రభాకర్, జాడి భోజారావు, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్‌పాషా, ఎండి. ఖాజా పాషా, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తిని ప్రంపచానికి చాటిన వీర వణిత చాకలి ఐలమ్మ

**కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి లాలయ్య**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 26, ప్రభాతావార్త:**
పోరాట స్ఫూర్తిని ప్రంపచానికి చాటిన వీర వణిత చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి మంగళవారం కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ముక్కెర లాలయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎదురొడ్డి పోరాటం చేసి తొలి తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని చాటిన వీర వణిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, ఎండి. ఆయుబ్‌ఖాన్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి పూజారి సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, వావిలాల నర్సింహారావు, వావిలాల చిన్న ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, వావిలాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల నిధులు.. కొల్లగొట్టే పనులు

**-అసంపూర్తి పనులతో జనాలు ఆగంఆగం -భారీ వర్షానికి కంకర కొట్టుకుపోయి కందకాలు ఏర్పడే -పనులు పరిశీలన లేకుండా పత్తా లేని అధికారులు -హవ్వా హైవే పనులు ఇంత అధ్వానమా అని తరువాత విమర్శ**



**మేడారం, ప్రభాతవార్త :**
ఎక్కడ లేని విధంగా హైవే పనులు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కోట్లాది రూపాయలను వెచ్చించినా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి తోడ్పడుతుంది. హరిత హోటల్ నుండి పోలీసు స్టేషన్ దాక భాగానే కంకర పోసి చదును చేశారు. ఇవతల నుండి బస్టాండ్ మీదుగా ఆశ్రమ పాఠశాల ఎదురుగా చేపట్టిన కంకర పనులు భారీ వర్షానికి వరద పడి కంకర కొట్టుకుపోయింది. పెద్ద పెద్ద కందకాలు ఏర్పడ్డాయి. వాటిని పూడ్చకుండా అలాగే వదిలివేసి పక్షం రోజులు కావస్తుంది. మరొక టీం తాడ్వాయిలోని మంచినీళ్ళ భావి వైపున మొరం పనులు చేస్తున్నారు. అక్టోబర్‌లోనే పనులు పూర్తి చేస్తే మధ్యలో డివైడర్ నిర్మాణం ఉంటుంది. ఇదొక నెల రోజులు అవుతుంది. మరొక నెలరోజుల్లో సెంట్రల్ లైటింగ్ పనులు చేయాల్సి ఉంటుంది. మొత్తానికి డిశంబర్‌లో హైవే పనులు పూర్తి చేస్తే జనవరిలో లైట్లు వెలగాలని మంచి ఆదేశాలు ఉన్నాయి. కానీ పనులు మాత్రం ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ఎదుట గల చెట్టును నరికి వేసి దుంగలను వదిలివేశారు. గ్రామపంచాయతీ ముందట మూడు తరాలకు చెందిన ఏళ్ళ కాలం నాటి మహావృక్షాన్ని మిషన్‌లతో పడవేసి చేతులు దులుపుకున్నారు. దుంగలను వదిలి వేయగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ముందట గల చెట్టుకొమ్మలను నరికి ఐసీడీఎస్ ఆఫీసుకు వెళ్ళే దారికి అడ్డంగా ముళ్ళకంపను పడవేశారు. నెల రోజులు కావస్తున్నా ముళ్లకంపను తొలగించిన దాఖలాలు లేవంటున్నారు. ఇదేమి విచిత్రమో కానీ, ఎక్కడ లేని విధంగా రోడ్డు పనులు చేయించడం విచిత్రంగా ఉంటున్నాయన్నారు. హైవే పనులు ఇంత అధ్వానంగా ఉన్నాయంటున్నారు. సర్వత్రా విమర్శిస్తున్నారు. పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు పనుల వైపు కన్నెత్తి చూడడం లేదు. పనులు ఏ విధంగా చేస్తున్నారని క్వాలిటీ అధికారులు కూడా సందర్శించకపోవడం ఆశ్చర్యం వేస్తుంది. అంతేకాకుండా రోడ్డు పనులను నిర్లక్ష్యంగా చేయడంపై ఆరోపణలు వస్తున్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రవాణాతో రద్దీ ఉండే ఈ హైవే రోడ్డు మరమ్మత్తు పనులు ఇంత ఘోరంగా చేస్తున్నారంటున్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 26, ప్రభాతావార్త:**
సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలంటూ ఎన్‌హెచ్‌ఎం లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు మంగళ వారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత నెల 16 నుండి ఈనెల 3వ తేదీ వరకు నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగిందని, 100 శాంత గ్రాస్ శాలరీతో పాటు మరో 17 డిమాండ్లను పరిశీలించడానికి సమ్మె సందర్భంగా ప్రభుత్వం త్రిసభ్య కమిటీని వేస్తామని, 15 రోజులలోగా రావాల్సిన పీఆర్ఎస్ బకాయిలతో పాటు సమ్మె కాలనికి సంబంధించిన జీతాలను చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని, 15 రోజులలోగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం నెల రోజులు దాటినా ఇచ్చిన హామీలలో ఏ హామీ కూడా నెరవేర్చలేదని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం రెండవ ఏఎన్ఎంలు సుజాత, సుగుణావతి, పావణి, సమ్మక్క, ధనలక్ష్మీ, భాగ్యమ్మ, ఆదిలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుల వాగు ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్ భవేష్‌మిశ్రా

మల్హర్‌రావు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న నీటి తరహా ప్రాజెక్టును మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యంతో పాటు ఆయకట్టు కింద ఉన్న రైతులకు నీటిని విడుదల చేసే ప్రధాన డి1, డి2 నీటి కాల్వలను పరిష్కరించి వాటి మరమ్మతుల కోసం సంబంధిత ఇరిగేషన్ డిఈని ఆదేశించారు. అనంతరం ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లోని విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సమస్యలు, భోజన వసతి, తదితర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎడ్లపల్లి సర్పంచ్ స్వరూప-బాపు, జంగిడి శ్రీనివాస్, ఇరిగేషన్ డిఈ, ఏఈలు, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి అయిలమ్మ..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భూమి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం చాకలి అయిలమ్మ(చిట్యాల అయిలమ్మ) అలుపెరుగని పోరాటం చేశారని, అయిలమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు స్ఫూర్తి నింపారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. తెలంగాణ మహిళల చైతన్యానికి, వీరత్వానికి చిట్యాల అయిలమ్మ ప్రతీకగా నిలిచారని ఎస్పీ పేర్కొన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కరుణాకర్ వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..తెలంగాణ పోరాట యోధురాలు చాకిలి ఐలమ్మ సబ్బండ వర్గాలకు, మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచారని, పేదల తరపున పెత్తందారులతో పోరాడిన ఐలమ్మ తెలంగాణ మహిళ వీరత్వానికి నిదర్శనం అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ సాధనకు తోడ్పాటుకు అందించారని, వారి ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ కరుణాకర్ అన్నారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వి.శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి అద్లూరి రాములు, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ వసీమ్ ఫర్హానా, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి వ్యక్తి ఆర్థిక అభివృద్ధి చెందాలని కేసీఆర్ ఆకాంక్ష



**..హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణలో ప్రతి వ్యక్తి ఆర్థిక అభివృద్ధి చెందడమే కేసీఆర్ ఆకాంక్ష అని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి చేపల పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీష్ జెడ్పి చైర్మన్ సుధీర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత వెనుకబడిన తరగతులకు చెందిన కులాల వారిని గతంలో ఏ ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధికి ఆదుకోకుండా ఉండడంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ఆర్థిక అభివృద్ధి చెందాలని కెసిఆర్ ఆకాంక్షతో అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని కొనియాడారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని 641 చెరువులలో భీమదేవరపల్లి ఎల్కతుర్తి మండలాల చెరువులలో చేపల పంపిణీ కార్యక్రమంలో 23లక్షల 23వేల చేపలను చెరువుల్లో మత్స్యకారుల పెంపకానికి తెలంగాణ రాష్ట్రం అందజేసిందని అన్నారు. ఈ రెండు మండలాల్లో చెరువులు నుండి ఎనిమిది టన్నుల చేపల ఉత్పత్తి భవిష్యత్తులో జరుగుతుందని ప్రతి వ్యక్తి 30వేల చేపలను విక్రయం చేసి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు 12 మత్స్యకారుల సొసైటీల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మత్స్యకారులు తరతరులు పాల్గొన్నారు.

## హలో గౌడ్...చలో హన్మకొండ పోస్టర్ ఆవిష్కరణ

**గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి ... గౌడ జేఏసి**

నడకుడ,ప్రభాతవార్త: గౌడులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా అక్టోబర్ 1 వ తేదీనా హన్మకొండలో జరిగే గౌడ గర్జన సభకు గౌడులందరూ ఏకం కావాలని పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండలం కేంద్రంలో గౌడ జేఏసి ఆద్వర్యంలో గౌడ కులస్తుల డిమాండ్లతో కూడిన హలో గౌడ్...చలో హన్మకొండ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.జేఏసి నడికూడ మండల ఇంచార్జ్ నారగాని రమేష్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గౌడ జేఏసి జిల్లా కన్వీనర్ డా.చిర్ర రాజు గౌడ్,ఉమ్మడి వరంగల్‌జిల్లా జేఏసి వైస్ చైర్మన్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గౌడ కులస్తులు కీలక పాత్ర పోషించారని గీతా కాని ఏ రాజకీయ పార్టీ కూడా గౌడులకు సముచిత స్థానం ఇవ్వలేదని అన్నారు.త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి గౌడ్‌లకి అన్ని రాజకీయ పార్టీలలో ఎమ్మెల్యే స్థానం ఇవ్వాలని తెలిపారు.గౌడులకు 10 లక్షల గౌడబందు ఇవ్వాలని,ప్రమాద బీమా 10 లక్షలు అమలు చేయాలన్నారు.హన్మకొండలో జరగబోయే గౌడ గర్జన సభను గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసి కో కన్వీనర్ పోల్సి కిరణ్ గౌడ్,కో ఆర్గనేటర్ మార్క సునిల్ గౌడ్,జేఏసి నాయకుడు బుర్ర దేవేందర్‌గౌడ్,సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు బొమ్మ అశోక్ గౌడ్,గోపా మండల అధ్యక్షుడు గొడిశాల రంజిత్‌కుమార్ గౌడ్,గౌడులు నారగాని వెంకటయ్య గౌడ్,గొడిశాల రవిందర్‌గౌడ్,బొమ్మ కోటేశ్వర్ గౌడ్,గొడిశాల సత్యం గౌడ్,నారగాని లక్ష్మినారాయణ,బొమ్మ వెంకట్రాజమ్ గౌడ్,బొమ్మ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రమదోపిడికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**జిల్లా కలెక్టర్ శశాంక**



మహబూబాబాద్, సెప్టెంబర్26, ప్రభాతవార్త శ్రమదోపిడికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ శశాంక కొనియాడారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల రజక కులంలో జన్మించి భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదురించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అంతేగాక మోడల్ ల్యాండ్రి ఎక్ట్రికల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తద్వారా రజకులకు శ్రమతగ్గి లాభాలు అర్జించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రజక సంఘం ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, రజక సంఘం నాయకులు గోపాల్, శ్రీనివాస్, పద్మచంద్రయ్య, గోపి, బిక్షపతి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డిఇఓ



గంగారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త మండలంలోని కోమట్లగూడెం ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు తనిఖీ చేసి తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, గ్రామాలలోని బడి ఈడు పిల్లలందరిని గుర్తించి పాఠశాలలకు రప్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య గురించి, మధ్యాహ్న భోజనం గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. సందర్శించిన పాఠశాలలో మధ్యాహ్నభోజనం అందిస్తున్న వివరాలను విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. డిఇఓ వెంట ఎమ్మీఓ శ్రీదేవి పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**వరంగల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఖిలా వరంగల్ మండలానికి చెందిన 362 మంది రైతులకు పంట నష్ట పరిహారం కింద మంజూరు అయిన 2 కోట్ల 65 లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని ఎకరాకు 10వేల రూపాయల నష్ట పరిహారాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ల అధ్యక్షులు స్పందన్ గౌడన, దొపాతి జయపాల్ రెడ్డి, సొసైటి డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, తరగల ప్రసాద్, డివిజన్ యూత్ అధ్యక్షుడు జన్ను భరత్, డివిజన్ మహిళ నాయకులు మేకల రాణి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

## నవరాత్రుల్లో భాగంగా అన్నధాన కార్యక్రమం



**వరంగల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**
వరంగల్ మహానగరంలోని ఏనుమాముల శివారు గరీబ్ నగర్లో 33వ డివిజన్ బిఆరెస్ పార్టీ ఇంచార్జి వడ్డే కోటేశ్వర్ రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి స్థానిక కార్పొరేటర్ సుంకరి శివ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు భక్తులు భక్తి శ్రేద్ధలతో పూజలు నిర్వహిస్తారని అందరూ ఆభగవంతుని ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. నవరాత్రులు సందర్బంగా భక్తులకు అన్నధానం నిర్వహించడం నిజంగా గర్వించ దగ్గ విషయం అని స్థానిక భక్తుల ఆశీర్వాదంతో అన్నదాన కార్యక్రమం విజయవంతం అయ్యిందని ఈ సందర్బంగా ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిమజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రరజలు భక్తులు అధిక సంభ్యలో పాల్గొన్నారు.

## నవరాత్రులు సందర్బంగా ప్రత్యేక పూజలు



**వరంగల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**
నవరాత్రులు సందర్భంగా మహానగరం 33వ డివిజన్ పెరుక వాడలోని విగ్నేశ్వరునికి స్థానిక 33వ డివిజన్ బిఆరెఎస్ ఇంచార్జి వడ్డే కోటేశ్వర్ రావు, మాజీ కార్పోరేటర్ దిడ్డి నాగరాజులు సంయుక్తంగా స్థానిక భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. కాలనీలో నవరాత్రులు నిర్వహించి తొమ్మిది రోజులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన గణనాతుని కృపకు పాత్రులు అవుతున్నారని విజ్ఞప్తి చేశారు. పూజలు చేసిన అయ్యగారు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనం అందించిన అనంతరం నవరాత్రులు మండపం నిర్వాహకులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అండెం శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వంగరి రమేష్, పాక సుధాకర్, తానం శ్రీనివాస రావు, పూర్ణ చందర్, ప్రభాకర్, భక్తులు స్థానికులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన వేలల్లో నియమాలు పాటెంచాలి

వేలేరు స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.హరిత

**వేలేరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



గణపతి నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన సమయంలో నిర్వహణ కమిటీ సభ్యులకు వేలేరు ఎస్సైడి హరిత పలు నియమ నిబంధనలు జారీ చేశారు. గణపతి నిమర్జనం దృశ్య వార్తతో ప్రత్యేక సంభాషణ చేపట్టారు. గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఒక వాహనానికి ఒకే గణపతి విగ్రహం, వీలైనంత త్వరగా శోభాయాత్ర ప్రారంభించుకోవాలని తెలిపారు. డీజే తో కూడిన మ్యూజికల్ సిస్టంను, బాణాసంచాను నిషేధించడం జరిగిందని వివరించారు. మద్యం లేదా మరేదైనా మత్తుపదార్థాలు, మత్తులో ఉన్న వ్యక్తులను నిమజ్జనం కోసం తీసుకెళ్లే వాహనంలో తీసుకువెళ్లరాదని అన్నారు. ప్రార్థన స్థలాల వద్ద, జంక్షన్ల వద్ద ఊరేగింపు వాహనాలను ఆపకుండా, రెచ్చగొట్టే నినాదాలు చేయకుండా ట్రాఫిక్ అడ్డంకిని నియంత్రించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు కృషి చేయాలని తెలిపారు. ఊరేగింపులో ఎవరు కర్రలు, కత్తులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను ధరించరాదని హెచ్చరించారు. నిమజ్జన ఊరేగింపులో నియజ్జన వాహనంపై నుండి ఇతరుల మీద రంగులు గాని పువ్వులు గాని నీళ్ల ప్యాకెట్లు గానీ వెయ్యకుండా నిర్వాహకులు జాగ్రత్తులు తీసుకోవాలని ఆదేశించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నివాళ్లర్పించిన ప్రభుత్వ చీఫ్విప్, ఎమ్మెల్యే, ఎంపి. ప్రజాప్రతినిధులు



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ 128 జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హన్మకొండలోని న్యూశాయంపేట జంక్షన్లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర చీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపిలు, కుడా చైర్మన్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఐలమ్మ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని సిఎం కేసిఆర్ నిర్ణయించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన వీర వనిత అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకుని కుల వృత్తులకు పూర్వవైభవం తెచ్చేలా సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. బిసిలను విడదీసి రాజకీయాలు చేయాలని కొందరు భావిస్తున్నారని అలాంటి జిమ్మిక్కులు ఇక్కడ నడవవని, అందరం ఒక్కటిగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం మరింత బలపరిచి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, బోగి సువర్ణ సురేష్, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## విహెచ్పి ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం



**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ నగరంలో గణపతి నవరాత్రుల్లో భాగంగా త్రినగరిలో ఆద్యాత్మికత ఉట్టిపడేలా భారీ సెట్టింగులు, గణపతి పూజా కార్యక్రమాలు, అన్నదానాలు ఆయా మండపాల్లో నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విష్ణుప్రియ గార్డెన్లో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బహుమతుల ప్రదానం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ వర్తక సంఘం వారికఇ అత్యుత్తుమ బహుమతితో పాటు దేశాయిపేటలోని లక్ష్మి మెగా టౌన్షిప్లో గణపతి ఉత్సవాల కమిటీకి కన్సోలేషన్ బహుమతి అందించారు. సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ వర్తక సంఘం, కాజీపేట ట్రాపిక్ ఎస్ఐ రావెల రామారావు, కాలనీ ప్రెసిండెంట్ కరుణాకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు గజ్జి రవి, వేముల వెంకటేశ్వర్లు, మాలి బాబురావు, కల్చరల్ కమిటీ సభునయలు శ్రీహరి, బజ్జూరి మహేందర్ నాథ్, ఆడిటర్ మామిడి రమేస్, ఉత్సవ కమిటీ వారిని అభినందించారు.

## ఇండోర్ స్మార్ట్ సిటీ సదస్సుకు హాజరైన మేయర్



**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 26 ప్రభాత వార్త:**
మధ్యప్రదేశ్లోని ఇండోర్ నగరంలో స్మార్టు సిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సదస్సుకు నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం స్మార్ట్ సిటీస్ మిషన్ జాయింట్ సెక్రటరీ కునాల్ కుమార్తో కలిసి హాజరయ్యారు. వీరి వెంట స్మార్టు సిటి వరంగల్ పిఎంఇ ఆనంద్ వోలేటి తదితరులు ఉన్నారు.




## పరీక్షల రద్దులో తెలంగాణ ప్రప్రథమం

ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాళ్ల పెల్లి అరుణ్

**వరంగల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



దేశంలోనే ఎక్కడలేని విధంగా పేపర్ లీకులతో పరీక్షల రద్దులతో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి అరుణ్ విమర్శించారు. గ్రూప్ 1ప్రిలిమ్స్ పరీక్ష రెండవ సారి రద్దు కావడం దురదృష్టకరం అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరికి నిదర్శమని గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ వన్ ఇతర ప్రశ్న పత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాదిమంది నిరుద్యోగ జీవితాలను రోడ్డున పడేశారని ఆరోపించారు. అనేక ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వల్ల పరీక్షలను రద్దు చేసిందన్నారు. రెండవసారి నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు హాల్ టికెట్ నెంబర్లు లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చి పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండవసారి గ్రూప్ వన్ పరీక్ష రద్దుచేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## గణపతి నిమర్జనోత్సవానికి సౌండ్ సిస్టం వినియోగించడం నిషేధం

భక్తి శ్రేద్ధలతో గణపతి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలి

ఇంతేజార్ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించి నిమజ్జనంకు వెళుతున్న క్రమంలో డిజే ఇతరత్ర సౌండ్ సిస్టంలతో ప్రజలకు ఇబ్బంధులు కలిగించ కూడదని ఇంతేజార్ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు. వరంగల్ సిపి ఎవి.రంగనాథ్, ఎసిపి బోనాల కిషన్ నిమజ్జనం స్థలాన్ని పర్యటించి నిమజ్జనం సమయంలో నియమాలు పాటించే విధంగా అదేశాలు ఇచ్చారని అన్నారు. ముఖ్యంగా డిజే సౌండ్ సిస్టం వినియోగించ కూడదని వినియోగించిన వారిపై కేసు నమోదు చేసి సౌండ్ వినియోగించ కూడదని వినియోగించిన వారిపై కేసు నమోదు చేసి సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్జుకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా నిమర్జనం ఉత్సవాలలో మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో సాధారణ ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విగ్రహాలను వీలైనంత తొందరగా నిమజ్జనం కొరకు చెరువు వద్దకు తీసుకొని వెల్లాలని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందజేయ గలరని కోరారు.చీ

## బాలగణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం

**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 26 ప్రభాత వార్త**
వరంగల్ మహానగరం 23వ డివిజన్లో కొత్తవాడలో బాల గణేష్ ఉత్సవ మండపంలో యూత్ కమిటీ ఆధ్వర్యంలో 9 రోజుల పాటు నిత్యన్నదనాం నిర్వహించారు. మంగళవారం 9వ రోజు పూజలు నిర్వహించి మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజా సేవకుడు మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ ప్రారంభించగా. కమిటీ సభ్యులు టి.రవీందర్, ఎం. రాములు, వంశీ, వి.రామస్వామి, రాకేష్, వేణు, దిలిప్, రాము, వినయ్, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

జనగామ వార్త

## పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అప్పగింత

**జఫర్‌గఢ్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**
మండలంలో గత రెండునెలలక్రితం వేర్వేరు చోట్ల కొండపర్తి గ్రామానికిచెందిన మంద నారాయణరెడ్డికి చెందిన (రూ.50వేల విలువైన) ఐఫోన్, తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన అంబటి రాజుకు చెందిన రూ.20వేల విలువైన వివో మొబైల్ వాహన ప్రయాణంలో పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోగా అట్టిరెండు మొబైల్స్‌ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి వారికి అప్పగించినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**చిల్పూర్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



మండలంలోని చిల్పూర్, చిన్నపెండ్యాల గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిల్పూర్ మండల పరిధిలోని వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్ల పల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో కడియం శ్రీహరి వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. అనంతరం కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచాక సంవత్సరం తరువాత పాలకుర్తి వల్మిడి సీతారామచంద్ర ఆలయానికి ధీటుగా చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా వెంకేటశ్వర పల్లినుంచి గుట్ట, మండల ఆఫీస్ వరకు డబుల్‌రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాకలాపాలు అన్ని ఒకేచోట ఉండేవిధంగా చేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి తొమ్మిదేళ్ల అవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నిరకాల అందరి అభివృద్ధికి కృషిచేసిందన్నారు. కాంగ్రెస్ బీజేపీ లకు ఓటువేస్తే మురికి కాలువలో వేసినట్టేనని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం మళ్లీ వస్తుందని, మనకు అన్ని కార్యక్రమాలు అభివృద్ధి పనులు తెలంగాణ ప్రభుత్వంతో సాధ్యం అన్నారు. కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మండల ఎంపీపీ బొమ్మశెట్టిసరిత గ్రామశాఖ అధ్యక్షులు మాచర్ల స్వామి, మండల సరనపంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, అధ్యక్షులు భూక్యరమేష్‌నాయక్, కొండాపూర్‌సర్పంచ్ లోడం రజిత, రవీందర్, ఇల్లందుల విజయ్, షకీల్, పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

**బచ్చన్నపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**
ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలంలోని పోచన్నపేట గ్రామంలో రజకసంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈసందర్భంగా రజకసంఘంలోని యువకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యేసమక్షంలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకసంఘం భవనంకు సీడీఎఫ్‌నిదులు రూ.5లక్షలచే భూమిపూజ చేసినట్లు ముత్తిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో దొమ్మాట వెంకటేశ్, కాన్రాజు నర్సయ్య, వీరయ్య, నర్సింహులు, లాలయ్య పలువురు యువకులు ఉన్నారు.కార్యనరకమంలో గూడ సిద్దారెడ్డి,కంసాని మహేందర్‌రెడ్డి, చింతపండు బాలకృష్ణ, మామిడి అరుణ ఐలయ్య, భాస్కర్, నవీన్, బాలచందర్, ఫిరోజ్, నర్సింహులు, జుల క్రిష్ణ, సిద్దార్థ, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అగ్నిపథ్‌కు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

**జనగామ టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



అగ్నిపథ్‌కు జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నర్సయ్య తెలిపారు. ఇటీవల ఖమ్మంలోని సర్దార్ పటేల్‌స్టేడియంలో ఈనెల 1నుంచి 8వరకు నిర్వహించినటువంటి అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. వీరిలో బీఎస్సీ తృతీయ సంవత్సర విద్యార్థి బి.ప్రశాంత్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరానికి చెందిన పి.భరత్ అగ్నిపథ్‌కు ఎంపికయ్యారని తెలిపారు. గత సంవత్సరంలో టి.భరత్‌హ్యాండ్ బాల్ జాతీయ స్థాయి పోటీలలో హర్యానలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొనడం జరిగిందని, అలాగే బి.ప్రశాంత్‌కూడా కేయూ అంతర్ కళాశాలలో కబడ్డీ అథ్లెటిక్స్ పోటీలలో, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొనిప్రతిభ కనబర్చడం జరిగిందని కళాశాల పీడీ డా.టి.కళ్యాణి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వైస్‌ప్రిన్సిపాల్ డా.కలువల శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.ఎస్.రాజేష్, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా.రవిప్రసాద్, ఎవో సులేమాన్, కళాశాల అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## ఆలీపాషా మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటు

**కొడకండ్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**
మండలంలోని గిర్నితండా గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్‌పార్టీ యూత్ అధ్యక్షులు తండ్రి ఆలీపాషా ఆదివారం ఉదయం కారుఢీకొని చికిత్సపొందుతూ మృతిచెందగా మంగళవారం మండలపార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్, ధర్మారపు భిక్షపతి, బొమ్మరబోయిన మహేందర్, వలబోజు రమేష్, ఎండి.కలీం, మురారిశెట్టి అంజయన, భూక్య హిమాని నాయక్, మచ్చ మల్లేశ్, సుధీర్‌నాయక్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాల్లు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం సూర్యాపేట రోడ్‌లోని కెమిస్ట్రీ భవనంలో అధికారికంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె చేసిన సేవలకు గౌరవ ప్రదంగా ప్రభుత్వం అధికారికంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎదునూరి మదార్, పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు యామంకి శ్రీనివాస్, కొలిపాక నరసింహ, చాకలి ఐలమ్మ వారసులు చిట్యాలసంధ్యరాణి, మంజుల, యాకయ్య, సంపత్ ఇతర రజక కుల సంఘం నాయకులు ఏదునూరి లక్ష్మీ, మెంతన కిష్టయ్య, సారయన, వసతిగృహ సంక్షేమ అధికారులు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, కళాజాత కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

**-దేవరుప్పులలో..:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. స్థానిక దేవరుప్పుల మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్‌ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ కృపాకర్‌రెడ్డి, కె.రాజు,



అనూష, మనోజ్, జూనియర్‌సహాయకులు, రికార్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

**-రఘునాథపల్లిలో..:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలిఐలమ్మ ఆనాడు భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాటం చేసిన వీరవనిత అని రజకవృత్తిదారుల సంఘం జనగామ జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్ అన్నారు. మండలకేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం మండల కార్యదర్శి మరికుక్కల సారయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, సర్పంచ్‌లు పోకల శివకుమార్, కొయ్యడ మల్లేశ్, ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, అల్లిబిల్లి కృష్ణ, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యామంకి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సాంబరాజు శ్రీనివాస్, సీపీఐ నాయకులు కావటి యాదగిరి, బాల్నె ఉదయ్, వ్యవసాయ కార్మికసంఘ నాయకుడు కడారి ఐలయ్య, సీపీఎం నాయకులు పొదల నాగరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు పొదల లవకుమార్, కాంగ్రెస్‌నాయకులు కోళ్లరవిగౌడ్, గాదె మహేందర్‌రెడ్డి, మినుముల వెంకట్‌రెడ్డి, బీజేపీనాయకులు సాయిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, మరికుక్కల భాస్కర్, సాంబరాజు ప్రశాంత్, యాకయ్య, రామగుండం వెంకటేశ్వర్లు, ఉమేష్, దశరథ, రాజు, హరీష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**– తరిగొప్పులలో..:** మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ ఆవరణలో రజకసంఘం మండల అధ్యక్షుడు పాండ్యాల రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు మామిడాల రాజశేఖర్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ దూదిమెట్ల నరేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలిఐలమ్మ ఆనాడు భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాటం చేసిన వీరవనిత అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, చిలువేరు లింగం, మాజీసర్పంచ్ మహిపాల్, రజక కులస్తులు మామిడాల కొమురెల్లి, వెంకటయ్య, శ్రీను, వెంకటేశ్, నాగరాజు, గట్టయ్య, వెంకటనారాయణ, ఎల్లయ్య, నరేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

**– లింగాలఘణపురంలో..:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలిఐలమ్మ జయంతి సందర్భంగా లింగాలఘణపురం మండలకేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి మండల రజకసంఘం అధ్యక్షుడు దికొండ రాజు అధ్యక్షతన పూలమాలవేసి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదరన్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పాలొగని మాట్లాడుతూ ఆనాడు భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో ఏదునూరి వీరన్న, మంతెన కిష్టయ్య, కొలిపాక రాములు, ఎదునూరి నరేష్, సందెన రవీందర్, పద్మ, లింగరాజు భద్రయ్య, కిష్టయ్య, కృష్ణ, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

# నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..!

**- నేను ఎక్కడా అవినీతికి పాల్పడలేదు**

**- రాష్ట్రంలో కాంగ్రెస్‌కు గ్యారంటీలేదు**

**- బీజేపీకి మూడుసీట్లు వస్తే మహా ఎక్కువ**

**-బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**



*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*

తనకు ఒక్క అవకాశం ఇస్తే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం మార్క్ అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామంలో క్లస్టర్ ఎన్నికల కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కడియం పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించగా తాటికొండ గ్రామస్తులు తనకు ఘనస్వాగతం పలికారని తెలిపారు. ఎంతోమంది త్యాగాల ఫలితం ఉద్యమనాయకుడు కేసీఆర్‌కు పట్టం గట్టారని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల కాలంలోరాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. పల్లెలు పచ్చగా ఉన్నాయని రైతులకు 24గంటల ఉచిత కరెంటు, వ్యవసాయం పండుగలా చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికిపెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని కోరారు. ఎన్నికల్లో ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఆ పార్టీ అవినీతికి పరిమితమైందని ఎద్దేవా చేశారు. తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ఇచ్చారు కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు కర్ణాటకలో ఇవ్వకుండా తెలంగాణలో ఇస్తానంటే ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ఓటేస్తే మురిగిపోతుందని వారిలో సయోధ్యలేదన్నారు. అవినీతి వారి విధానమని అనేకమంది బిడ్డల బలిదానాలు కారణమైన కాంగ్రెస్‌పార్టీని ఓడించాలన్నారు. బీజేపీకి గ్రామాలలో ఉనికి లేదని, రాష్ట్రంలో మూడుసీట్లు వస్తే మహా ఎక్కువని, నాయకులు బీజేపీ వీడే ప్రయత్నంలో ఉన్నారన్నారు. నియోజకవర్గం బాగుపడాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తాను అభివృద్ధికి సహకరించే వ్యక్తిని కానీ అడ్డుపడే వాడిని కాదన్నారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడ్డట్టూ నిరూపిస్తే ముక్కు నేలకురాస్తానని, నిజాయితీగా పనిచేస్తానని, నియోజకవర్గ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, సీఎం పిలిచి అవకాశం ఇచ్చారని తెలిపారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గ అభివృద్ధికిసేవచేసే అవకాశం వచ్చిందని, నియోజకవర్గానికి ఎటువంటి మచ్చ రానివ్వనని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ బెల్లపు వెంకటస్వామి, రజాక్‌యాదవ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అక్కినపల్లి బాలరాజు, మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు, జిల్లానాయకులు సనాది రాజు, మల్లారెడ్డి, సుధాకర్, రాజ్‌కుమార్, రాజిరెడ్డిపాల్గొన్నారు.

**-చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తాం...:**

గ్రామంలోని రజక సంఘం కోరిక మేరకు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తమ సొంత ఖర్చులతో గ్రామంలో ఏర్పాటు చేస్తామని సర్పంచ్, వైస్ ఎంపీపీ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# రైతుసంఘం ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయం ముందు ధర్నా



*పాలకుర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*

రైతులకు యూరియా అందించడం లేదని రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమయ్య, చందునాయక్ మాట్లాడుతూ గత రెండురోజులుగా పాలకుర్తి సొసైటీలో రైతులకు యూరియా అందడం లేదని, రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. ఈవిషయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ దృష్టికి ఫోన్ ద్వారా సమాచారం తీసుకెళ్లగా సహకార సంఘానికి నాకు సంబంధం లేదని మీరు ఎవరు పాలకుర్తితో తనకు ఒబంధం లేదని దురుసుగా మాట్లాడారని అన్నారు. సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. ఈవిషయమై మార్క్‌ఫెడ్ డీఎం మహేష్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే యూరియా పంపిస్తామని, జిల్లా వ్యవసాయ శాక అధికారులు లాట్ పంపకపోవడం వలన ఆలస్యం అవుతుందని భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సోమయ్య, కొమురయ్య, గోపాలకృష్ణ,హరి, చంద్రునాయక్,శ్రీను,ధోని సోమక్క, సుమలత, బీకోజి కొంరమ్మ పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

**- 18లక్షల జడ్పీనిధులు విడుదల**

**- జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి**



*లింగాలఘణపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలంలోని మాణిక్యాపురం గ్రామంలో జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు గుడివంశీధర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు గాను రూ.18లక్షల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. మాణిక్యాపురం గ్రామం కమ్యునిటి హాల్‌నిర్మాణం పనులకు రూ.2.50లక్షల ప్రొసిడీంగ్స్ కాపీని అందచేశారు. అనంతరం నెల్లుట్ల గ్రామంలో ఆరులక్షల వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి, కొత్తపలిలన గ్రామంలో కూడలి వద్ద రూ.1.60లక్షల వ్యయంతో హైమాక్స్ లైట్ల నిర్మాణం, గుమ్మడవెల్లి గ్రామంలో రూ.1.30లక్షల వ్యయంతో, రామచంద్రగూడెంలో రూ.1.50లక్షల వ్యయంతో హైమాక్స్ లైట్ల నిర్మాణం, బండ్లగూడెం గ్రామపంచాయతీ నిర్మాణం అదనపు పనులకు రూ.5లక్షల వ్యయంతో నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో గత పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో దేశమే మన రాష్ట్రాన్ని ఆదర్శప్రాయంగా ఉంటుదంటే అది మన కేసీఆర్ గొప్పతనం అని, రానున్న రోజుల్లో పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఇంకా కొంత మిగిలిన పనులను పూర్తి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ కళ్లెం పాక్స్ వైస్‌చైర్మన్ చౌదరపల్లి విజయ్‌భాస్కర్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, వడిగం నర్సయ్య, వడిగం నరహరి, వడిగం శేఖర్, నర్ర సుదర్శన్‌రెడ్డి, వడిగం ఆంజనేయులు, నర్ర శ్రీకాంత్, వట్టిపల్లి సంపత్, గోపాలదాసు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# పట్టణంలోని రజకవాడలో చాకలిఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

*జనగామ టౌన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*



జనగామ పట్టనంలోని రజకవాడలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహాన్ని జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య ఆవిష్కరించారు. మంగళవారం వార్డు కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత రమేష్, కోఆప్షన్ సభ్యుడు నర్సింగ్ నవ్యశ్రీ పట్టణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈసందర్భంగా నూతనంగా ఏర్పాటుచేసిన మోడ్రన్ దోబీగాట్ సమస్యను పరిష్కరించాలని చైర్‌పర్సన్‌కు విన్నవించారు. అనంతరం నర్సింగ్ మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహం పెట్టిన స్థలంలో కమ్యునిటీహాల్ కట్టించాలని చైర్మన్‌ను కోరగా తప్పకుండాసహకారం అందిస్తానని హామీ ఇచ్చారనానరు. కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షుడు ఉల్లెంగుల రాములు, కులపెద్ద మనుషులు, కృష్ణ, ఉల్లెంగుల శివకుమార్, ఉల్లెంగల నర్సయ్య, పట్టణ కార్యదర్శి ఉల్లెంగల రాజు, కోశాధికారి, ఉల్లెంగుల అశోక్, సలహాదారులు వెంకటేశ్, చందు, రాజయ్య, లక్ష్మణ్, యాదగరి, నరసింహులు,ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి సారయ్య, మామిడాల రాజు, ఏదునూరి మదర్, పట్టణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

*పాలకుర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూరినత ఐలమ్మ, ఆమెస్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించారని, ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తుండడంపట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలశాఖ అధ్యక్షుడు మాటూరి యాకయ్య, బుర్ర కుమార్, సమ్మయ్య, రంగయ్య, ఎండి.అబ్బసాయిలు, చిట్యాల యాకయ్య, చిట్యాల సంధ్య, వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా నాయకులు రజిత, జీడిసోమయ్య, జగన్, కిరణ్, సారయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పల్లె సీమల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-రూ.6కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-హర్షం వ్యక్తం చేస్తున్నా ప్రజాప్రతినిధులు, ప్రజలు**



*చిట్యాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

జాతీపిత గాంధీజీ కలలు కన్నా పల్లె సీమల ప్రగతి ప్రభుత్వ లక్ష్యంగా భావించి, సిఎం కేసిఆర్ గ్రామాలను అభివృద్ధిలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని భావుసింగ్‌పల్లి, వెంచరామి, వరికోల్‌పల్లి, కాల్వపల్లి గ్రామాలలో రూ.6కోట్ల నిధులతో చేపట్టిన బిటీ సీసీ రోడ్డు, ఉప వైద్య కేంద్ర భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే లాంఛనంగా శంకుస్థాపనలు చేశారు. ఆసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. ప్రజల సహకరాంతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలు చేసినట్లు చెప్పారు. భావుసింగ్‌పల్లి గ్రామంలో రూ.160లక్షలతో బిటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వరికోలుపల్లి గ్రామంలో రూ.10లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. వెంచరామి గ్రామంలో రూ.2.56కోట్ల నిధులతో అందకుతుండా ఆర్‌అండ్‌బి నుంచి వెంచరామి వరకు బిటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగా పనులకు శంకుస్థాపన చేశారు. అందకుతండా గ్రామంలో రూ.20లక్షలతో నూతన ఉపవైద్య కేంద్ర భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. రూ.2కోట్ల నిధులతో గిద్దెముత్తారం ఆర్‌అండ్‌బి నుంచి కాల్వపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగా పనులకు శంకుస్థాపన చేశారు. చిట్టచివరి గ్రామంగా ఉన్న కాల్వపల్లికి 2.56కోట్ల నిధులతో బిటీ రోడ్డు వేయడం వలన స్థానిక గ్రామ ప్రజలు రహదారి, నిత్య అవసర రవాణ సదుపాయాలు మెరుగు పడుతాయని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి, గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మడికొండ రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నారాయణ రావు, పోలీసు సునీత అంజిరెడ్డి, భాస్కర్ సాంభమూర్తి, పంచాయతీ రాజ్ డిఇ వెంకటేశ్వర్లు, ఏఈ రవి కుమార్, ఎంపిడిఓ రామయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన

**32 శాతం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం**

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్26, ప్రభాతవార్త*

సింగరేణి యాజమాన్యం గత ఏడాది ఆర్జించిన లాభాల్లో వాటాను కార్మికులకు 32 శాతం చెల్లించుటకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2022=23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు 2222 కోట్ల లాభాలు రాగా 32 శాతం అనగా 700 కోట్లు సింగరేణి కార్మికులకు వాటా చెల్లించుటకు యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం కేసిఆర్‌కు, టీబీజీకేఎస్ గౌరవ అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత, సింగరేణి సీఎండీకి సింగరేణి కార్మికుల తరపున తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు బి వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా అంతకు ముందు ఏడాది సింగరేణి సంస్థ 1227 కోట్లు లాభాలు రాగా 30 శాతం అనగా 365 కోట్లు వాటాను చెల్లించింది. సింగరేణి కార్మికులకు లాభాల వాటా 32 శాతం చెల్లించటం పట్ల తమ పోరాటం ఫలించిందని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు.

## వంట కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వం

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*



ఏడు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న మద్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందని యూనియన్ రాష్ట్ర ఉపాద్యక్షురాలు కొరిమి సుగుణ ఆరోపించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏడవ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో వంటలు చేసి వండి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బడ్జెట్ విడుదల చేస్తున్నారే తప్ప కార్మికుల అకౌంట్లో డబ్బులు వేయటం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు రమేష్, వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజని, రజిత, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త*

చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలను భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో రజక సంఘం ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించారు. భూస్వామ్య వ్యవస్థకు, దొరల బానిసత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు రజక సంఘం నాయకులు పైళ్ల రాజయ్య, వెంకటి, రాపాల బిక్షపతి, లక్ష్మయ్య, సంతోష్, ఉప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చెల్పూర్ వర్తక సంఘం ఆధ్వర్యంలో మహ అన్నదానం

*గణపురం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్‌లో శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహ అన్నదాన కార్యక్రమాలు బస్టాండ్‌లో మంగళ వారం నిర్వహించారు. చెల్పూర్ గ్రామ ప్రజలకు పరిసర గ్రామస్థులకు గణపతి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహఅన్నదానం దాతలు నడిపెల్లి రుక్మిణి మధుసూదన్‌రావు గ్రామ సర్పంచ్ దంపతుల చేతుల మీదుగా మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ తోట మానస-శ్రీనివాస్, ఎంపిటీసీలు చెన్నూరి రమాదేవి-మధూకర్, పోనగంటి సుధర్మ మలహల్ రావు, శివాలయం టెంపుల్ ఛైర్మన్ అయిత రమేష్, వర్తక సంఘం అధ్యక్షులు వీరమనేని శ్రీనివాస్, పిన్నింటి మాధవరావు, లక్కం రాములు, రామారావు, రవీందర్‌చ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పొన్నం రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త*



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచీ కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఎస్‌ఓటుజిఎంకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి పలు విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, కుటుంబ సభ్యులందరికి ఉచిత వైద్యం అందించి బోనస్ పెంచాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆద్వర్యంలో 2022లో 18 రోజుల పాటు సమ్మె చేయటం జరిగిందని, ఆ సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం కొన్ని డిమాండ్లను పరిష్కరించగా మరి కొన్ని డిమాండ్‌లు మిగిలి ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు పెంచాలని, బోనస్ 10 శాతంకు తగ్గకుండా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగసారపు శ్రీనివాస్, మాడగాని విజేందర్, జి శ్రీనివాస్, పి శ్రీనివాస్, ఎల్ శంకర్, నారాయణ, దోర్నాల తిరుపతి, గోవిందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

*టేకుమట్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

ఓటమి భయంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభివృద్ధి పై ప్రశ్నించిన రాష్ట్ర కార్యదర్శి మామిళ్ళ రమేష్ రాజా పై అక్రమ కేసులు సరికావని, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర మంత్రి వర్గంలో ఉన్నప్పటికి పాలకుర్తి అభివృద్ధి జరగలేదని, 20 ఏళ్లు వెనక్కి పోయిందని ఆయన అన్నారు. పాలకుర్తి ప్రజలకు దయాకర్ రావు ఇచ్చిన హామీలు నేటికి అమలు కావడం లేదని, దీనిపై గట్టిగా ప్రశ్నిస్తున్న రాష్ట్ర కార్యదర్శి పై కక్షపూరితంగా దయాకర్‌రావు తమ అనుచరులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని దుయ్యబుట్టారు. దయాకర్‌రావు ఓటమి పాలవుతానని భయంతో, అభద్రత భావంతో అసహనానికి గురై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టించారని ఇలాంటి కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. గతంలో పాలకుర్తి మరుగుదొడ్ల బాగోతంలో అవినీతిని బయటపెట్టామని ఎర్ర మల్లయ్య కుంట అక్రమాలపై బ్రాహ్మణకుంట కబ్జాపై, పాలకుర్తి చౌరస్తా వెడల్పు అభివృద్ధిపై ఇంకా అనేక ప్రజా సమస్యలపై పార్టీ పోరాటం చేసిందని, ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని పోరాట ఫలితాలు ప్రజల ముందు ఉన్నాయని తెలిపారు. భూమాఫియాలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాటం చేస్తున్నారు. పోరాటాలతో ప్రజల్లో ఆదరణ పెరిగిన నేపధ్యంలో మంత్రి దయాకర్‌రావుతోపాటు స్థానిక మండల ప్రజాప్రతినిధులు దొరలు కుట్రలు చేస్తూ అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ భూమాఫియాను, అక్రమార్కులను వదలిపెట్టేది లేదని వారి బాగోతాల్ని ప్రజల్లో ఎండగడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు రసన వేని కుమార్ శరత్ ఐలయ్య చేరాలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ దక్కాలి అంటే తప్పదు మరి

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

రాజకీయ నాయకులు తమకు మేలు జరుగుతుందనే బావనకు వస్తే నిన్నటిదా ఎడమొకం పెడమొకంగా ఉన్నా, రెండు అడుగులు వెనక్కివేసైనా దోస్తానం చేస్తారు.ఇది రాజకీయాలలో నిత్యం కనపడుతంది. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగెటప్పుదు తప్పదు కుర్చీకిఉన్న మహత్యం అది. ప్రస్తుతం

నిన్నటిదాకఅదేపార్టీలో ఉన్నా ఉప్పు నిప్పులాగ ఉన్న నేతలను మచికచేసే పనిలో పడ్డారు పోటిలో ఉన్న అభ్యర్దులు. డోర్నకల్



మహబూబాబాద్ ఎమ్మెల్యేలు అదేపనిలో ఉన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంత్రి సత్యవతి రాథోడ్ లు బిఆర్ఎస్‌లోనే ఉన్నా, ఇద్దరి మద్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొనిఉంది గతంలో అంటే డోర్నకల్ నియోజకవర్గంలో ఈఇద్దరే ప్రత్యర్దులు ఒకరుటిడిపి మరొకరు కాంగ్రెస్ కాని ఇద్దరు

బిఆర్ఎస్‌లో ఉన్నా వైరం మాత్రం అట్లనే ఉంది, నాటి ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్ భర్త యాక్సిడెంట్‌లో చనిపోతే నాడు ప్రస్తుత యంపి కవితతో పాటు రెడ్యానాయక్ లు కనీసం అకుటంబాన్ని పరమార్శించడానికి కూడా రాలేదు అంటే పరిస్థితిని అర్ధంచేసుకోవచ్చు. అయితే 2018లో డోర్నకల్ నుండి తనకే సీటు కావాలని సత్యవతిరాథోడ్ పట్టుబట్టడంతో నేరుగా కెసిఅర్‌యే రంగంలోకి దిగి రెడ్యా సత్యవతి మద్య సయోద్యను కుదిరించి రెడ్యాను తిరిగి డోర్నకల్ నుండి ఎమ్మెల్యేగా గెలిపించి తీసుకుని రావాలని అందుకు ప్రతిఫలంగా ఎమ్మెల్సీ ఇస్తానని కెసిఅర్ హామిఇచ్చిమాట నిలబెట్టుకున్నాడు. అట్లనే సత్యవతి రాథోడ్ కూడా అదేస్థాయిలో రెడ్యాగెలుపుకోసం హర్నిశలుశ్రమించి రెడ్యాగెలుపులో తన బాగస్వామంను నిలబెట్టుకున్నారు .అయితే 2018లో ఇద్దరిమద్యతీవ్రమైన విబేదాలు కొనసాగినా రెడ్యానాయక్ తనకూతురు కవితలు కలిసి నేరుగా పెద్దతండాలోని సత్యవతి రాథోడ్ ఇంటికి పోయి తనకు మద్దతు ఇవ్వడంతోపాటు తన గెలుపు సహకరించాలనికోరడం అదేస్థాయిలో సత్యవతి రెడ్యాగెలుపుకోసం ప్రచారం చేసిన విషయం తెలిసింది. గెలిచినతర్వాత పరిస్థితిలో మరల పాత విదానమే కొనసాగింది.సత్యవతికి కెసిఅర్ మంత్రి పదవి కూడా ఇచ్చాడు కాని డోర్నకల్ నియోజకవర్గంలో కలిసి నడవలేదు రెండు వర్గాలుగానే విడిపోయి ఉండటం సత్యవతి కార్యక్రమాలకు రెడ్యాదూరంగా ఉండటం కొనసాగింది ప్లెక్సీలలో కూడా సత్యవతి పోటోలు లేకుండా రెడ్యా నాయక్ తన కుమారుడు రవిచంద్ర ,యంపి కవితలపెక్సీలే దర్శనం ఇచ్చెవి. మంత్రి డోర్నకల్ వస్తే కనీస ప్రోటోకాల్ కూడా ఎమ్మెల్యే



పాటించేవారుగాదనే విమర్శలు ఉన్నాయి .చివరికి వీరి ఇద్దరి మద్య వైరుద్యం ఏదశకు పోయిందంటే రెడ్యాఅనుచరులు ఎవ్వరైనరా సత్యవతి కార్యక్రమంలో పాల్గొంటే వాళ్లను పక్కకు పట్టం చేసేవారు. కొరవి మండల బిఅర్ఎస్అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి రెడ్యాఅనుచరుడు అయను అద్యక్షుడిని చేశాడు కాని గుండ్రాతి మడుగుగ్రామంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి మంత్రితోకలిసి అవేదికను పంచుకోవడమే పాపమైంది వేదిక దిగకముందే రెడ్యా వేణుగోపాల్‌రెడ్డిని అపదవినుండి తొలగించి అ స్థానంలో వెంటనే లాలయ్యను నియమించాడు. ఈ ఒక్క ఘటనను పరిశీలిస్తే ఇద్దరి మద్య ఏలాంటి శత్రుత్వం ఉందో తెలిసి పోతుంది నిన్నటి దాక ఇదే పరిస్థితి. రెడ్యానే తిరిగి కెసిఅర్ డోర్నకల్ ఎమ్మెల్యేఅభ్యర్థిగా ప్రకటించడం రెడ్యా గ్రామాలలో పాదయాత్రలు చేస్తున్న సమయంలో అనేకగ్రామాలనుండి వ్యతిరేకత వ్యక్తం కావడం మాకు ఏమిచేశావని మరల ఎందుకు వచ్చావని నిదీసిన సంఘటనలు జరగగా దీనికి వెనక సత్యవతి అనుచరులు ఉండి ప్రజలను రెచ్చగొడుతున్నారని అరోపణలు కూడా చేశారు. కానిఉన్నట్టు ఉండి రెడ్యాలో మార్పువచ్చింది అదికెసిఅర్ చెబితే వచ్చిందా లేదంటే తానే నిర్ణయం తీసుకున్నాడేమో గాని వారం రోజుల క్రితం నేరుగా సత్యవతిని కల్సి పుష్ప గుచ్చం ఇచ్చాడు అసమయంలో తనకూతురు యంపి కూడా ఉన్నారు. మరల నాగెలుపు కోసం సహకరించాలని కోరినట్లుప్రచారం ఉంది. అంతటిఅగకుండా రెడ్యానాయక్ సత్యవతి వర్గంగా ముద్రపడ్డ బండి వెంకటరెడ్డి ,దాట్ల సర్పంచ్ రవిందర్ కొపెల్లి శ్రీనివాన్ రెడ్డి, మాన్యా, హేమాలనం రెడ్యాకలిసి

ఎన్నికల్లో తనగెలుపుకు సహకరించాలని కోరాడు. ఎన్నికలు వచ్చినప్పుడు అసమ్మతి నేతలు కలవడం వారినితమదారిలోకి తీసుకునిరావడం సహజమే అట్లనే రెడ్యాకూడా అసమ్మతి నేతలను కలిసి ఉండవచ్చు.ఇక మానుకోటకు వద్దాం ఇక్కడకూడా ఇదే పరిస్థితి ఎమ్మెల్సీ తక్కెళ్ల పల్లి రవిందర్‌రావుకు

ఎమ్మెల్యేశంకర్‌నాయక్ మద్యదూరం చాలా పెరిగి ఉంది ఇద్దరిమద్య సయోద్యను కెసిఅర్ కుదర్చడంతో నాడు శంకర్‌నాయక్ గెలుపుకోసం రవిందర్‌రావు కూడా కృషి చేశాడు 2014లో రవిందర్‌రావే శంకర్‌నాయక్ గెలుపుకు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే.ఎందుకోగాని ఇద్దరిమద్యఅగాదం ఏర్పడింది. పార్టీ నిర్ణయం మేరకు 2018లో పనిచేశాడు. అటుతర్వాత ఇద్దరిమద్య ఐక్యత లేకపోగా ఇంకా అది తీవ్రస్థాయికి చేరుకుంది. కొన్ని సందర్బాలలో ఒకరిపై ఒకరుఅరోపణలు చేసుకునే స్థాయికి వెళ్లారు. కెసిఅర్ మరల శంకర్‌నాయక్‌నే మానుకోట అభ్యర్థిగా ప్రకటించడం శంకర్‌నాయక్ వద్దుఅయన స్థానంలో కొత్త అభ్యర్థిని నిలబెట్టాలని బిఅర్ఎస్‌లోని శంకర్‌నాయక్‌వ్యతిరేకులుపెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేశారు. నెల్లికుదురులో అసమ్మతినేతలు శంకర్‌నాయక్ మద్దతుదారులమద్యచిన్నపాటి ఘర్షణ చోటుచేసుకున్న విషయం విదితమే.అయితే ఈఅసమ్మతి నేతలవెనుక ఎమ్మెల్సీ రవిందర్‌రావుఉన్నాడనే అరోపణలు



ఉన్నవి.చివరికి వీరిఇద్దరి మద్యవైరం ఏస్థాయి పోయిందటే ఎమ్మెల్యేఅనుచరులపైన.అట్లనే ఎమ్మెల్సీ అనుచరులపై ఒకరిపై కేసులు పెట్టుకునే స్థాయి పోయింది. అయినా ఇటీవల ఎమ్మెల్సీ తక్కెళ్లపెల్లి రవిందర్‌రావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బార్యమేడంతో పాటు ఎమ్మెల్యేఅనుచరులు మున్సిపల్ చెర్మన్‌తో ముఖ్యులు వెళ్లి బుకెఇచ్చిశుభాకాంక్షలు తెలిపారు అయితే ఎమ్మెల్యే మాత్రం పోలేదు. అయితే శంకర్‌నాయక్ రవిందర్‌రావువద్దకు జన్మదిన వేడుక సందర్బంగా తన మద్దతు దారులను పంపాడు. కాని నేరుగా శంకర్‌నాయక్ వెళ్లి తన గెలుపు సహకరించాలని ఎప్పుడు కోరుతాడో చూడాలి. ఇక యంపి కవిత శంకర్‌నాయక్‌ల మద్య కూడావైరం ఉన్నవిషయం విదితమే తనకు కూడా మానుకోట టికెట్ కావాలని కోరడం అమేరకు తనప్రయత్నాలను ముమ్మంచేసిన విషయం విదితమే. కాని పార్టీ తిరిగి శంకర్‌నాయక్‌కే టికెట్ ఇచ్చింది. యంపి మ్మెల్యేల మద్య వైరుద్యం మాత్రం తీవ్రస్థాయితో ఉంది. యంపి జన్మదినవేడుకలసందర్బంగా జిల్లాకేంద్రంలో ప్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని ఎమ్మెల్యేమద్దతుదారులు చింపివేశారు అమేరకు కేసులు కూడాఅయ్యాయి. అట్లనే జిల్లాకేంద్రంలో సభజరిగే సమయంలోనే యంపి మాట్లాడుతంగా యంపి వద్దఉన్న మైకును ఎమ్మెల్యే గుంజుకున్నాడు.అయితే ఎన్నికల సమయం రావడంతో తన గెలుపుకు సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ యంపి కవిత ఇంటికివెళ్లి పుష్పగుచ్చం ఇచ్చిమద్దతు కోరాడు. ఎన్నికలువచ్చాయంటేనే అభ్యర్దుల వ్యూహరచలు ఎవ్వరికి అర్దంకావు తమగెలుపు కోసం ఉన్నఅన్నిమార్గాలను వెతికిపట్టుకుంటారు. అ

విషయంలో సమయాను కూలంగా వెనక్కికూడా తగ్గుతారు. 2018లో రెడ్యా,శంకర్‌నాయక్ గెలుపుకోసం నాడు కృషి చేసిన సత్యవతిరాథోడ్ యంపికవిత ఎమ్మెల్సీ రవిందర్‌రావులే మరల పనిచెయ్యాల్సి ఉంటుంది. మరల కుర్చీదక్కాలి అంటే ఈముగ్గురి మద్దతును కూడగట్టుకోవాల్సిందే రాజకీయాలలో శ్వాసిత శత్రువులు ఉండరు శ్వాసిత మిత్రలు ఉండరు అందుకే తప్పదు మరి.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్26, ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని టిడబ్ల్యూజె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ఎంతో కుట్ర దాగిఉందని విమర్శించారు. ప్రభుత్వ స్థలాలను బిఆర్ఎస్ నాయకులు కబ్జాచేసి ఉత్తుత్తి మాటలతో అక్కడ ఇస్తాం.. ఇక్కడ ఇస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా జర్నలిస్టులను మభ్యపెడుతూ కబ్జాలు చేసిన వారిపై వార్తలు వ్రాయకుండా ఉండడం కోసం జర్నలిస్టులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చేస్తున్నారని మండిపడ్డాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చోరవ తీసుకొని ఒక్కో జర్నలిస్టుకు 200గజాల ఇంటి స్థలం కేటాయించి పట్టాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.రామకృష్ణ, మహేష్, శేఖర్, రమేష్, దేవేందర్, మహేందర్, సారయ్య, శ్రీనివాస్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్26, ప్రభాతవార్త

చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ ఓబిసి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు పిలుపునిచ్చారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఓబిసి పట్టణ అధ్యక్షుడు వీరభద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షోభం తలెత్తిందని చదువుకున్న యువత, వివిధ కులసంఘాల నాయకులు అందరు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్నివర్గాలు అభివృద్ధి చెందాయని నేడు బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఫలాలు ఎవరికి అందడం లేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, వెంకటస్వామి, గుంజె హన్మంతు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



మహబూబాబాద్, సెప్టెంబర్26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో కార్పొరేట్‌స్థాయిలో వైద్యం అందుతుందన్నారు. ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని, ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడొద్దని సిఎం కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని పనిచేసే ప్రభుత్వం వెనుక ప్రజలు ఉండి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, బారాస నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

మరిపెడ, సెప్టెంబర్26, ప్రభాతవార్త



చాకలి ఐలమ్మ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని మరిపెడ మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మహిళలందరికి గర్వకారణం అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసుకున్నామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ రాజు, వార్డు కౌన్సిలర్ సుజాతవెంకన్న, కిషన్, స్రవంతి, భద్రయ్య, నాగేశ్వర్‌రావు, సత్యన్న, బాలాజీ, వస్రాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

నెల్లికుదురు, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో ప్రవేశపెడుతున్న ప్రజాసంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు సంకినేని కిరణ్ తన ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలుపగా,మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పార్టీలో తారబోయిన కుమార్, సాయిలు, యాకయ్య, కొంరయ్య, సీతామహేష్, పయ్యావుల అశోక్‌తోపాటు దాదాపు 50మంది పార్టీలో చేరగా, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ఇంటింటికి నేరుగా చేరుతున్నాయన్నారు.తాను ఎమ్మెల్యేగా మహబూబాద్ నియోజకవర్గంలోని నెల్లికుదురు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేశామన్నారు. దానిలో బాగంగానే తండాలు, గ్రామాలు, మండల కేంద్రాలకు కలుపుతూ లింక్‌రోడ్లు వేశామని,తండాలు,గ్రామాల్లో అంతర్గత సిసిరోడ్లు వేశామన్నారు.వచ్చే ఎన్నికల్లో



నెల్లికుదురు మండలం నుండి తనకు అధిక పెద్దమొత్తంలో ఓట్లు వేసి గెలిపించుకోవాలని కోరారు.దళితబంధుతో దళితులు,గిరిజన బందుతో గిరిజనులు,బిసి బందుతో బిసిలు,రైతు బందుతో రైతులు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్‌తో ఆడపిల్లల తల్లితండ్రులు,యాదవులకు గొర్రెల పంపిణీ, ముదిరాజ్‌లకు చేపపిల్లల పంపిణీతో ముదిరిజ్‌లు ఇలా తెలంగాణాలోని ప్రతి వారికి ప్రభుత్వం సంక్షేమాలను అందచేస్తూ అభివృద్ది తొడ్పడుతుందన్నారు. ఇవియే కాకుండా 24గంటల ఉచిత విద్యుత్, పెన్షన్లు, గృహలక్ష్మి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు,రైతులకు ఇన్పు రెన్పు వంటి పథకాలను ప్రజలకోసం తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న కేసిఆర్‌ను, నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రజలకోసం పనిచేస్తున్న ప్రభుత్వం వెంట ప్రజలు ఉండాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,రైతు బందు జిల్లా, మండల కోఆర్డీనేటర్లు బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,నాయకులు వెన్నాకుల శ్రీనివాస్, కందగట్ల వెంకటేష్, గుండెబోయిన యాకన్న, కొత్తఅప్పిరెడ్డి,ఇడపాక రవితోపాటు వివిద గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## తెలంగాణ విప్లవ నాయకురాలు చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు,సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)



తెలంగాణ ప్రాంతంలోని భూసామ్య ప్రభువులకు వ్యతిరేఖంగా జరిగిన తిరుగుబాటు సమయంలో విస్నూర్ జమీందార్లను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కొనియాడారు. మంగళవారం మండలంలోని నైనాల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గ్రామ రజకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని స్థానిక జడ్పిటిసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,గ్రామ బిఆర్ఎస్ నాయకులు యాసం రమేష్‌తోపాటు పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తాను నైనాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్దిలో ముందుకు తీసుకెళ్తన్నామని,గ్రామాన్ని అభివృద్దిలో మండలంలో అగ్రబాగాన నిలుపుతామన్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లువేసి తనను అధిక మెజారీటితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,రైతు బందు జిల్లా,మండల కోఆర్డీనేటర్లు బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి,స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి,తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్,సర్పంచ్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు భీముడు,బత్తిని అనీల్‌గౌడ్,రజక సంఘం బాద్యులు చట్ల అశోక్,కేతరాజు వీరయ్య,వెంకన్న,అల్లం వీరయ్య,మధు,అశోక్,చట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసత్యప్రచారం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

తొర్రూరు రూరల్, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)



మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ఎం.డి అమీజ్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాడని అతనిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి వెంకటేశ్వరబాబు మంగళవారం తెలిపారు. అసత్య ప్రచారానికి ఉపయోగిస్తున్న చరవాణిని సిజ్ చేసినట్లు తెలిపారు. అతనికి సహకరించిన వారిని త్వరలో పట్టుకుంటామన్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్స్‌ట్రాగ్రామ్‌లలో ఎవరైన ప్రజల మద్య అశాంతిని సృష్టించేలా ప్రచారాలు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే వాట్సప్ అడ్మిన్‌లు ఆ గ్రూప్‌లో జరిగే చాటింగ్స్‌పై బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

## ఐలమ్మ స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త)



నేటి మహిళలు చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎంపిడిఓ భారతి, ఎస్సై సతీష్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయం, చౌరస్తా వద్ద ఎఎన్ఎం విజయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. జిల్లా బిఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,మండల ఎస్టీసెల్ అధ్యక్షులు వంశీనాయక్,నాయకులు సల్లు వెంకటేశ్వర్లు,బేతుమల్ల శంకర్,రామస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ గర్జనసభను విజయవంతం చేయాలి

తొర్రూరు రూరల్, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)



రాజ్యాధికారమే లక్ష్యంగా అక్టోబర్ 1న తలపెట్టిన గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని ఉమ్మడివరంగల్ జిల్లా గౌడ జేఏసి నాయకులు బొనగాని యాదగిరిగౌడ్, వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో సబందిత గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రజనాభాలో 12శాతం ఉన్న గౌడులకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రధానరాజకీయ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏదే అసెంబ్లీ జనరల్ స్థానాల్లో కచ్చితంగా ఒక సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. హన్మకొండ ఆర్ట్స్ కళాశాలలో అక్టోబర్ 1న తలపెట్టిన గౌడగర్జన సభకు గౌడ కులానికి చెందిన ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్‌గౌడ్, నిమ్మల వెంకన్నగౌడ్, కోటగిరి కుమార్‌గౌడ్, ఎల్రక్టానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపురి అశోక్‌గౌడ్, రాయపల్లి అశోక్‌గౌడ్, ఏమాద్రిగౌడ్, మెరుగు రమేష్, పంజాల శ్రీకాంత్‌గౌడ్,చీకటి వీరన్నగౌడ్, రవిగౌడ్, సతీష్‌గౌడ్, పల్లె దయాకర్‌గౌడ్, పంజాల బుచ్చిరాములుగౌడ్, మోహన్‌గౌడ్, చింత రమేష్, మధుగౌడ్, పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి సన్మానం

పెద్దవంగర, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)



పెద్దవంగర మండల ఉన్నత పాఠశాలలో 2001నవత్సరం వరకు గణితశాస్త్ర ఉపాధ్యాయునిగా అమూల్యమైన సేవలం దించిన శ్రీనివాస్ మరల 22 సంవత్సరాల తర్వాత అదే పాఠశాలకు బదిలీపై రావడంతో పూర్వ విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20ఏండ్ల తర్వాత మళ్లీ ఈ పాఠశాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలకు పూర్వవైభవం తీసుకరావడానికి కృషిచేస్తానని అన్నారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తులసి వేణు, నరసింహ, సురేష్, బాలాజీ, భద్రయ్యచారి పాల్గొన్నారు.

## రైతులు గోసంపదను కపాడుకోవాలి : మహేష్ అగర్వాల్

నర్సింహులపేట, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త)

రైతుల ఇంట్లో గోసంపద ఉండాలని,గోసంపద ఉండాలంటే గోసంతతిని పెంచుకోవాలని,అందుకే పేద రైతులకు ఉచితలేగ దూడెలను పంపిణీ చేస్తున్నట్లు గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని వస్రాం తండాలో శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో 10మంది పేద రైతులకు 20ఉచిత లేగదూడెలను మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వివిద రసాయనాలతో విషపూరితమౌతున్న ఆహార పదార్థాల్లో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలంటే,కృత్రిక ఎరువులు కావాలన్నారు.ఈ క్రమంలో రైతులకు సహజసిద్దమైన ఎరువులను తయారు చేసుకొవడానికి మేము గోశాల ద్వార ఇస్తున్న లేగదూడెలను చక్కగా సాదుకోవడం ద్వార వాటినుండి వచ్చే పెంట,మూత్రం ద్వార లభిస్తుందన్నారు.రైతులు గోశాల ద్వార అందచేస్తున్న లేగదూడెల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదుగాలన్నదే తన లక్ష్యం అన్నారు.మేము లేగదూడెలను సాదుకుంటాం సహకరించండన్న ప్రతి పేద రైతులకు తాము ఉచితంగా లేగదూడెలను అందించడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిన్‌డెంట్ దుర్గం రోజా,కటికనేని శ్రీధర్,గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్,గోశాల ప్రతినిధులు సుధాకర్‌నాయక్,గ్రామ రైతులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

పెద్దవంగర, సెప్టెంబర్26, (ప్రభాతవార్త)



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ముత్తినేని కమలమ్మ అనారో గ్యంతో మరణి ంచగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవల అదేగ్రామానికి చెందిన పల్లపు నాగమణి, పెద్దవంగర గ్రామానికి చెందిన ధర్మారపు వీరన్నలు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధైర్యపడొద్దని కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. మండలపార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురలి, సీనియర్ నాయకులు మెట్టు నాగేష్, దంతాలపల్లి ఉపేందర్, రవి, వెంకన్న, బండారు వెంకన్న, పల్లపు శ్రీనివాస్, ఎల్లయ్య, ఒర్సు ఎల్లయ్య, గద్దల ఉప్పలయ్య, వీరస్వామి, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## నిరుపేద విద్యార్థి నిట్టూర్పు
# సాయం కోసం అర్థింపు

గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



తన తెలివితేటలతో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విశ్వవిద్యాలయంలో సీటు సంపాదించుకున్నప్పటికీ అతని పేదరికమే ఆ చదువుల కొనసాగింపుకు అడ్డంకిగా మారింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన తనకు విశ్వ విద్యాలయం వారు కోరిన ఫీజును కట్టలేని దయనీయ స్థితిలో తన చదువులు ఎలా ముందుకు సాగాలనే ఆవేదనతో నిట్టూరుస్తున్నాడు. ఆర్థికంగా తనకు వెన్ను తట్టే వారుంటే తన పిజి కోర్సు పూర్తి చేసి జీవితంలో నిలదొక్కుకుంటానని తాపత్రయ పడుతున్నాడు. మండలంలోని పడమటితండా గ్రామానికి చెంది న నిరుపేద కుటుంబానికి చెందిన బోడ వీర స్వామి, సాయమ్మల కుమారుడు గణేష్ తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో క్యూట్ టెస్టు ద్వారా పిజిలో (ఎం.కాం బిజినెస్ ఫైనాన్స్) సీటు సాధించాడు. అయితే రెండు సంవత్సరాల పాటు ఈ కోర్సు పూర్తి చేయడానికి అవసరమైన డబ్బు తమ వద్ద అందుబాటులో లేకపోవడంతో గణేష్ నిరుత్సాహానికి గురవుతున్నాడు. పిజి పూర్తి చేయడానికి మొత్తం రూ.2.5 లక్షలు ఖర్చవు తుందని, అంత మొత్తం సమకూర్చే పరిస్థితిలో తమ తల్లిదండ్రులు లేరని, తామేమీ చేయ లేమంటూ చేతులెత్తేస్తున్నారని గణేష్ వాపోతున్నాడు. తన భవిశ్యత్తు కోసం కన్న కలలు ఆర్థిక పరమైన ఇబ్బందుల కారణంగా కల్లలయ్యే పరిస్థితి ఉందని, దాతలు ఎవరైనా తనకు సాయమందిస్తే పిజి కోర్సు పూర్తి చేస్తానని గణేష్ వేడుకుంటున్నాడు. విద్యా పరంగా ప్రోత్సహించే వ్యక్తులు, సంస్థలు గణేష్‌కు సాయం అందించదలచుకుంటే అతనిని మొబైల్ (9949151170) ద్వారా సంప్రదించి చేయూతనివ్వాలని తండా వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గణపయ్యకు 108 రకాల ప్రసాద నైవేద్యం



గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో గణపయ్యకు నిత్య పూజలు, నిత్య నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు తన్మయత్వం పొందే ప్రక్రియ సహజమైనదే...అయితే ఆ స్వామికి ప్రీతిపాత్రమైన అన్ని రకాల వంటకాలతో నైవేద్యం సమర్పించాలనే తపన కూడా కొందరిలో ఉంటుంది. దానిని ఆచరణలో పెట్టి గణపయ్య ఆశీస్సులు అందుకోవాలని భక్తుల ఆరాటం. ఇందులో భాగంగానే గూడూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద మంగళవారం భక్తులు ఒకటి కాదు...రెండు కాదు...108 రకాలకు పైనే వంటకాలతో తయారు చేసిన ప్రసాదాన్ని స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఇక్కడి వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఈనెల 18న గణపతి విగ్రహాన్ని పెట్టి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా 9వ రోజు మంగళవారం నిత్యపూజలు యదావిధిగా నిర్వహించిన భక్తులు ప్రతి ఇంటి నుండి ఒక్కో రకం ప్రసాదం తెచ్చి గణపయ్యకు నైవేద్యంగా సమర్పించారు. ఈ వేడుకలో వైశ్య కుటుంబాలకు చెందిన మహిళా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా మూడు సంవత్సరాలుగా గణపయ్యకు ఇలా నవరాత్రి ఉత్సవాల్లో ఒకరోజు 108 రకాల నైవేద్యం సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సీతక్క

గంగారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



గంగారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ములుగు ఎమ్మెల్యే, ఏఐసిసి జాతీయ మహిళా కార్యదర్శి డాక్టర్ ధనసరి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్కను మండల నాయకులు పూల దండలతో ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. మండలంలో పార్టీ కార్యకలాపాలకు, కార్యకర్తల సమస్యల సమీక్షకు పార్టీ కార్యాలయం ఏర్పాటు ఎంతగానో తోడ్పడుతుందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజన, వైస్ ఎంపిపి మూడిగ వీరభద్ర, జెడ్పీటీసీ ఈసం రమ, మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగారంలో జెడ్పీచైర్మన్ పర్యటన

గంగారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గంగారం మండలంలోని వివిధ గ్రామాల్లో ములుగు జెడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో నాగజ్యోతి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న తనను ఆదరించి గెలుపుకు సహకరించాలని, మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా అన్ని వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అదేవిధంగా కొనసాగాలంటే మూడోసారి కెసిఆర్‌ను సిఎంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, నాయకులు ఈసం సమ్మయ్య, సర్పంచ్‌లు బాలకృష్ణ, కాంతారావు, సుగుణలక్ష్మయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దఎల్లాపురంలో అన్నదానం

గంగారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రాంగణం వద్ద మంగళవారం మహాన్నదానం నిర్వహించారు. గ్రామానికి చెందిన మాదారపు మున్నెమ్మరవీందర్, మాదారపు మమతసతీష్, ఉపసర్పంచ్ దంపతుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గణపతికి ఈ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శయూత్ సభ్యులు మాదారపు సంతోష్, శ్రీకాంత్, శేఖర్, ప్రవీణ్, వినీఫ్, లతీఫ్, సతీష్, రవీందర్, శ్రీధర్, రాజు, శ్రీను పాల్గొన్నారు.

## అమీనాపురంలో అన్నదానం

కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



కేసముద్రం పట్టణంలోని అమీనాపురంలో రైతు సమితి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దామెరకొండ ప్రవీణ్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించే అవకాశం తమకు దక్కడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచ్ పురం నాగమణిరమేష్, ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, ఉపసర్పంచ్ ఆరుద్రవు శ్రీను, వెంకట్రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

జ్యోతిబాపూలే ఆశయాలను ప్రజలు ముందుకు తీసుకువెళ్లాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా సంయుక్తమండలాల కార్యదర్శి కన్నంతరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మంగళవారం ప్రజాపంథా ఆధ్వర్యంలో కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవులు, పీడిత ప్రజల మధ్య ఐక్యత పెరగాలన్నారు. బ్రతుకు భద్రత, గౌరవ ప్రదమైన జీవితం ప్రజలందరికి కావాలన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరు వర్గ పోరాటాలకు సన్నద్ధమై పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. ఎఐపికెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య, జానకిరాములు, వెంకన్న, భాను, పూల్‌సింగ్, పాల్గొన్నారు.




## గూడూరులో చాకలి ఐలమ్మ జయంతి



గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రతి సంవత్సరం ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని పాలకులు నిర్ణయించడం ఆనందదాయకమని చాకలి ఎస్సీ సాధన సమితి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణాలో కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులతో పాటు బిఆర్ఎస్, బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## తుడుందెబ్బ నూతన అధ్యక్షుడికి సన్మానం

గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



తుడుందెబ్బ మండలశాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన లింగాల కిరణ్ కుమార్‌ను ఆ గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ పెద్దలు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన యువకుడు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) మండల శాఖను నడిపించే భాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో ఆదివాసీ చట్టాలను పకడ్బందిగా అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, గ్రామదొర బిజ్జ పొట్టయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆలకుంట వెంకటేష్, పెసా ప్రతినిధి బిజ్జ నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ పొనక శ్రీనివాస్, గ్రామ కోఆప్షన్ సభ్యుడు జాఫర్, ఆర్ఓఎఫ్ఆర్ కమిటి కార్యదర్శి రేగ సురేందర్, తీగల సాగర్‌రావు, ఈసం వెంకటేశ్వర్లు, రేగ శ్రీనివాస్, మేడ దయాకర్, వెంకన్న పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామ కమిటీల ఎన్నిక

గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ కమిటీల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈమేరకు మంగళవారం మండలంలోని మర్రిమిట్ట, లైన్‌తండా గ్రామాలలో గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మర్రిమిట్ట గ్రామశాఖ అధ్యక్షుడిగా తాటి సునీల్, ఉపాధ్యక్షుడిగా పూనెం ఎర్రన్న, ప్రధాన కార్యదర్శిగా బానోతు వీరన్న, లైన్‌తండా గ్రామశాఖ అధ్యక్షుడిగా అజ్మీర మాన్‌సింగ్, ఉపాధ్యక్షులుగా దారావత్ రమేష్, బోడ చంద్రు, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రమేష్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు ఆ పార్టీ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్, కన్నెబోయిన వెంకన్న, శివరాత్రి సంపత్, వాంకుడోతు కొమ్మాలు, మల్లేష్, యాదగిరి, గంగయ్య పాల్గొన్నారు.

# 28 న మంత్రి హరీష్ రావు ములుగు రాక

## ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్



ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : ఈ నెల 28 వ తేదీన ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు ములుగు జిల్లాకు రానున్నారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ సందర్భంగా స్త్రీ,శిశు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన స్థల పరిశీలన చేశారు. అనంతరం బండారుపల్లి రోడ్ తంగడి మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ స్థలిని మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, రైతు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, ఆర్టీసీ సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, డిపిఒ వెంకయ్య, కలెక్టరేట్ ఏఒ ప్రసాద్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ ఫెర్టిలిటి క్లినిక్‌ను ప్రారంభించిన కలెక్టర్

ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇన్ ఫెర్టిలిటీ క్లినిక్‌ను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్‌ను నిర్వహిస్తున్న క్రమంలో ఆరోగ్య మహిళా క్లినిక్‌కు వచ్చిన మహిళల్లో 4280 మంది ఔట్ పేషెంట్లలో 30 మంది పైన మహిళలకు సంతానలేమి గల స్త్రీలను కనుగొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం నెలలో చివరి వారం మంగళవారం నిర్వహించబడుతుందని అన్నారు. ప్రత్యేకంగా సుదూర ప్రాంతాల్లో ఉన్నవారికి ఇబ్బంది కలుగుతుందని తెలిసి ములుగు జిల్లా ఆసుపత్రిలో ఇది ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓయాసిస్ హాస్పిటల్ డాక్టర్ కావ్య మాట్లాడుతూ సంతానాలు లేమి పెళ్లయిన ఒకటి రెండు సంవత్సరాలలో ప్రతి స్త్రీ గర్భం దాల్చవలసి ఉంటుందని తెలిపారు. అలా కాని పక్షంలో సంతానలేమి సమస్య ఉన్నట్లు తెలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో సేవ చేసేందుకు ముందుకు వచ్చిన దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ఈ నెల 28న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చే ప్రారంభించనున్న జిల్లా ఆసుపత్రిలో స్పెషల్ నియోనటల్ కేర్ యూనిట్ ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. జగదీశ్వర్, డిఎం అండ్ హెచ్ఓ డా. అప్పయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం

## జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, సెప్టెంబర్26, ప్రభాతవార్త

గణేష్ నిమజ్జనాన్ని సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని నిజాం చెరువును సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పి చంద్రమోహన్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పోలీస్‌శాఖ బందోబస్తు చర్యలు నిర్వహిస్తుందని మున్సిపల్ శాఖ అధికారులు నిర్వహణ ఏర్పాట్లను సమీక్షిస్తారన్నారు. బారికేడ్లు ఏర్పాటు చేయాలని, నిమజ్జన ప్రాంతమంతా లైటింగ్ ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 200పైగా విగ్రహాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు రెండు క్రేన్‌లను ఏర్పాటు చేయాలని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గణేష్ ఉత్సవ కమిటీల బాధ్యులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో అలివేలు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఆర్ అండ్‌బి అధికారి తానేశ్వర్, డిఎస్పి సత్యనారాయణ, విద్యుత్‌శాఖ డిఈ విజయ్, నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, సిఐ సతీష్, తహశీల్దారు ఇమ్మానియేల్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్, కౌన్సిలర్ మార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించుకోవాలి..

## రోల్ అబ్జర్వర్ ఈ.శ్రీధర్

## అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటుహక్కు కల్పించాలి

## ఓటరు జాబితా రూపకల్పనపై అధికారులతో సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడం చాలా కీలకమని, నకిలీ ఓట్లు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని రోల్ అబ్జర్వర్ ఈ.శ్రీధర్ అన్నారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై నిర్వహించిన సమావేశంలో రోల్ అబ్జర్వర్ ఈ.శ్రీధర్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి పాల్గొన్నారు. రోల్ అబ్జర్వర్ శ్రీధర్ మాట్లాడుతూ..పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటరు జాబితా చాలా కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవకాశం కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం రూపొందిస్తున్న ఓటరు జాబితాలో అక్టోబర్ 1,2023 నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలని అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అధికంగా ఓటర్ నమోదు చేసిన పోలింగ్ కేంద్రాలను, అధికంగా ఓటర్ల తొలగింపు జరిగిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అక్కడ ఓటరు జాబితాలో జరిగిన మార్పులపై మరోసారి సమీక్షించాలని రోల్ అబ్జర్వర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల ఓట్ల వివరాలు ఓటర్ల జాబితాలో నమోదై ఉన్నాయా, లేవో మరోసారి పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటు తీసేసారని ఫిర్యాదులు అధికంగా వస్తాయని, వీటి నివారణ కోసం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రతి తొలగింపుకు సంబంధించి ఫైల్ అన్ని డాక్యుమెంట్లతో తయారు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో వివిధ అధికారులు పరిశీలనకు సిద్ధం కావాలని ఆయన అధికారులకు సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశాల వివరాలు, మినిట్స్ కాపీ వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఓటర్ నమోదుకు వచ్చిన దరఖాస్తులను అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు దరఖాస్తులను మరోసారి ధృవీకరించాలని ఆరికర్లులు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి జిల్లాలో 1అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటి వరకు 2లక్షల 63వేల 452 మంది ఓటర్ల నమోదు జరిగిందని, 317పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు జాబితా రూపకల్పన పర్యవేక్షణకు బూత్‌స్థాయి అధికారులను ఏర్పాటు చేశామని, 317మంది బూత్ స్థాయి అధికారులను, ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ల జనాభా నిష్పత్తి 719, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి 994గా నమోదయిందని అన్నారు. జిల్లాలో 18-19సంవత్సరాల వయసు గల 7వేల591మంది ఓటర్లను నమోదు చేశామని జిల్లాలోని ప్రతి కళాశాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఓటర్లుగా నమోదు చేసినట్లు తెలిపారు. రెండవ విడత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 11వేల905దరఖాస్తులు స్వీకరించామని, నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టి ఆదరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం గణపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో రోల్ అబ్జర్వర్ రికార్డులను పరిశీలించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ రమాదేవి, జడ్పీ సిఇఓ విజయలక్ష్మీ, తహశీల్దార్‌లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

హన్మకొండ జిల్లా : కాజీపేట, ధర్మసాగర్, దామెర, ఆత్మకూర్, శాయంపేట, సుబేదారి, నయింనగర్, వడ్డేపల్లి, బాలసముద్రం, విద్యా విభాగం , వైద్య విభాగం

సంప్రదించాల్సిన చిరునామా

జె వెంకటరత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364